జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 21, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




3లో..

## సంచలనాలకు వేదికగా పవన్ పాలన

## భక్తుల చేతుల్లో ఇప్పుడూ అదే

# అదే 'ఆల్ఫా' లడ్డు..



- ఆల్ఫాకు హలాల్ సర్టిఫికెట్
- హలాల్ సర్టిఫికెట్ ఉన్న కంపెనీకి నెయ్యి కాంట్రాక్టు ఎలా ఇస్తారు?
- అదే లడ్డు.. అదే కంపెనీ.. ఈఓలు ఛేంజ్
- నెయ్యి టెండర్లలో ఎల్-1గా కర్నాటక నందిని కంపెనీ
- ఎల్-2గా ఢిల్లీ ఆల్ఫా కంపెనీ
- రివర్స్ టెండరింగ్‌లో కాంట్రాక్టు దక్కించుకున్న ఆల్ఫా
- టెండరు విధానంలో సీవీసీ నిబంధనలకు పాతర
- కిలో నెయ్యి 530 రూపాయలకు ఇస్తానన్న ఆల్ఫా
- బేరసారాలతో వెనక్కి తగ్గికిలో 475 రూపాయలకే ఇస్తానన్న నందిని
- సీఎం సిద్దరామయ్య జోక్యంతో పట్టుదిగిన నందిని
- కిలోకి 20 రూపాయల నష్టమైనా భక్తితో రేటు తగ్గించిన నందిని
- అయినా ఆల్ఫాకే నెయ్యి టెండరు కట్టబెట్టిన టీటీడీ
- ఇంకా ఆల్ఫాకు 65శాతం నెయ్యి కాంట్రాక్టు
- ఎల్ 1గా వచ్చిన నందినికి 35 శాతమే కేటాయింపు
- రివర్స్ టెండరింగ్ రద్దు చేసినా మళ్లీ 'ఆల్ఫా'కే దక్కిన నెయ్యి టెండరు
- టెండరు రద్దు చేయకుండా కొనసాగించిన టీటీడీ అధికారులు
- కూటమి వచ్చినా లడ్డు తయారీలో మళ్లీ ఆల్ఫా కంపెనీ నెయ్యి
- టీటీడీ బాసులు చంద్రబాబును అప్రతిష్ఠపాలు చేస్తున్నారా?
- ధర్మారెడ్డి బాటలో టీటీడీ కొత్త బాసులు?
- దేవదాయ శాఖ మంత్రి ఉన్నారా? నిద్రపోతున్నారా?
- సోషల్‌మీడియాలో భక్తుల ఆగ్రహం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఓమ్మ దగ్గర కింద పడుకున్నా ఒకటే. అయ్య దగ్గర నేలమీద పడుకున్నా ఒకటేనన్నది సామెత. జగన్ పాలనలో గొడ్డు-పందిమాంసం ఆయిల్‌ను... తిరుమల శ్రీవారి లడ్లలో కలుపుతోందన్నది, దాన్ని టీటీడీకి సరఫరా చేస్తున్న ఆల్ఫా కంపెనీపై ఉన్న ప్రధాన ఆరోపణ. మరిప్పుడు అదే ఆల్ఫా కంపెనీ నెయ్యి సరఫరా కాంట్రాక్టు దక్కించుకుంది. అంటే అమ్మ దగ్గర కింద పడుకున్నా ఒకటే. అయ్య దగ్గర నేలమీద పడుకున్నా ఒకటేనన్నది సామెత టీటీడీ టెండరుకూ వర్తిస్తుందన్నమాట. ఏ రాయైతే ఏమిటి.. పళ్లు రాలగొట్టుకోవడానికి?! ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది.


కర్నాటక మిల్క్ ఫెడరేషన్.. కెఎంఎఫ్. వాటి ఉత్పత్తుల పేరు నందిని. ఇది కర్నాటక రైతుల సహకార సొసైటీ. అంటే కర్నాటక ప్రభుత్వ సంస్థ అన్నమాట. ఆవునెయ్యిలో నందిని ఒక బ్రాండ్. ఆవు నెయ్యి నాణ్యతలో దానిని మించిన కంపెనీ లేదు. తిరుమల శ్రీవారి భక్తులకు ఇచ్చే లడ్డులో వాడే ఆవునెయ్యిని.. కొన్ని దశాబ్దాల పాటు, ఆ నందిని కంపెనీయే సరఫరా చేసేది. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తాము అడిగిన కమిషన్లు ఇవ్వదన్న కారణంతో ప్రభుత్వ సంస్థ అయిన నందినీని పక్కన పెట్టి, రివర్స్ టెండరింగ్ పేరుతో, తమకు నచ్చిన 'ఆల్ఫా' కంపెనీని తెచ్చారు. అంటే.. ఇప్పుడు లడ్డుల్లో గొడ్డు-పందిమాంసం ఆయిల్ అంటూ.. నానా రచ్చ చేస్తున్న వివాదానికి సూత్రధారి, అదే ఆల్ఫా కంపెనీ అన్నమాట. ఇదంతా కొండమీద వెలిగిన 'రెడ్డిరాజ్యం' ఉన్నప్పటి కథ.

మరి సర్కారు మారి కూటమి కొలువు దీరిన తర్వాతయినా, టీటీడీ బాసులు 'ఆల్ఫా'ను మెడబట్టి గెంటేయాలి కదా?.. కానీ అలా జరగలేదు. పైగా అదే ఆల్ఫాకు నెయ్యి టెండరు రివర్సుటెండరింగ్ ద్వారా, పువ్వుల్లో పెట్టి అప్పగించారు. నిజానికి అప్పటికే టెండరు నోటీసు ఇచ్చినప్పటికీ, దానిని రద్దు చేసే అధికారం టీటీడీకి ఉంది. అంటే.. ధర్మారెడ్డి బాటలో శ్యామలరావు సాబ్ కూడా నడిచారన్నమాట.


సూటిగా ఒక్కముక్కలో చెప్పాలంటే.. జగన్ జమానాలో ఆవు నెయ్యి టెండరును కారుచౌకగా దక్కించుని, లడ్లలో వాడిన నెయ్యిలో గొడ్డు-పంది కొవ్వు- మైదా కలిపారన్న 'ఆల్ఫా ఘనత'ను ఏ నివేదికయితే తేల్చిందో.. అదే ఆల్ఫా కంపెనీ టీటీడీకి ఇప్పుడూ అదే నెయ్యి సరఫరా చేస్తుందన్నమాట. ఆ ప్రకారంగా ఇప్పుడు భక్తులు తింటున్న లడ్ల మాటేమిటి? అదే అపచారం.. అదే కిరాతకం ఇంకా కొనసాగుతోందన్నమాటే కదా? అంటే.. టీటీడీ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వ్యూహాత్మకంగా మోసం

మిగతా.. 2లో

FSSC Certificate




Halal Certificate Alpha MilkFoods Certification



File No.TTD-34022(31)/160/2024-PROCURMENT SEC-TTD

"OM NAMO VENKATESAYA"

From
P. Murali Krishna.,MIE
General Manager (Procurement)

O/o the General Manager (P)
T.T.Devasthanams
Hare Krishna Road., Tirupati
Ph.No.0877 – 2264555
Fax.No.0877 – 2264554.

To
M/s Karnataka Co-op Milk Producers FDRN Ltd.,
KMF Complex, D R College Post,
Marigowda Road,
Bangalore 560 029, Karnataka
Cell:7411654022
Email:sudhakara113@gmail.com

Gentleman,

Sub:- TTD – Marketing Department - Tirupati – Procurement of Cow Ghee with Agmark Special Grade through tankers – e-Tenders cum reverse tendering auctions invited –Rate approved – Supply order placed - Supply requested – Regarding.

Ref: - 1. E-Tender dt.07.08.2024 & Reverse tendering dt.09.08.2024.
2. Note orders of the Executive Officer, TTD Tpt dt: 13.08.2024.

-0-0-0-

With reference to the 1st and 2nd cited, it is to inform that, your quoted rate of Rs 475-20 Ps per Kg for supply of Cow ghee with Agmark Special grade through tankers inclusive of all taxes and F.O.R. delivery to the Marketing Godown, TTD, Tirumala and Sri PAT, Tiruchanoor is accepted.

Hence, you are requested to supply 3,50,000Kgs (35% of 10,00,000Kgs) of Cow Ghee Agmark Special Grade through tankers @ Rs.475-20 Ps per kg inclusive of all taxes and F.O.R. delivery to the Marketing Godown, TTD, Tirumala and Sri PAT, Tiruchanoor / Tirupati for a period of three months inclusive of all taxes and F.O.R. with the following specifications.

| Sl.No | Specification | TTD | FSSAI | Rejection Limit |
|---|---|---|---|---|
| 1. | Moisture, % Max. | 0.3 | 0.5 | More than 0.3% |
| 2. | Milk Fat, % , Min | -- | 99.5 | Less than 99.5% |
| 3. | BR Reading at 40°C | 40 - 43 | 40 - 44 | Less than 40 More than 43 |
| 4. | RM Value, Min | 26 | 24 | Less than 26 |
| 5. | Polenske Value | 0.5 – 2.0 | 0.5 – 2.0 | Less than 0.5 |


శతాబ్దాల నమ్మకం మీద వైకాపా చేసిన వికృత అపచారం 8లో

దేవుడి లడ్డులో గొడ్డు మాంసమా? 8లో


## అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా

# అర్హులకు పింఛన్లు

- ప్రతి కుటుంబానికి సంక్షేమం..ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు
- కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- తప్పులు చేసి ఎదురుదాడి చేస్తే చూస్తూ ఊరుకోం...చర్యలకు వెనుకాడం
- వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు....తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారు
- కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టి...తప్పు చేయలేదని బుకాయింపా?
- గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం... సుపరి పాలన కోసం యజ్ఞంలా పని చేస్తున్నాం
- శాఖలపై సమీక్షలు చేస్తుంటే గత ప్రభుత్వ విధ్వంసంపై షాకింగ్ నిజాలు బయటపడుతున్నాయి
- ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు...తాటతీస్తా.
- ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




ప్రకాశం జిల్లా/మద్దిరాలపాడు,మహానాడు: ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి...ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా చేసి చూపుతామని స్పష్టం చేశారు.

మిగతా.. 2లో

## ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పులో బిగ్ బ్రదర్స్ దందా

- కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్మెంట్ మారుస్తున్నారు
- ఎవరి భూముల కోసం,ఎవరి స్వలాభం కోసం ఈ అలైన్ మెంట్ మార్పు జరుగుతోంది?
- ఇందులో బిగ్ బ్రదర్స్‌తో పాటు కాంగ్రెస్ పెద్దల హస్తం ఉన్నది అని స్థానికులు అంటున్నారు
- అలైన్మెంట్ మారి కాంగ్రెస్ ఎమ్మెల్యే గ్రామం మీదుగా ఎలా వెళ్తోంది?
- మాడుగుల గ్రామం సీఎం బంధువులది
- చేవెళ్ల మార్గంలో అంగడి చిట్టెంపల్లి నుంచి ఐదు కిలోమీటర్లు జరిగి మన్నెగూడ క్రాస్ రోడ్స్‌కు మార్చారు
- మన్నెగూడ సమీపంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, కాంగ్రెస్ నేతల భూములు
- పేదల భూముల్లో గద్దల్లా వాలుతున్నారు
- ఎన్నడూ చూడని విధంగా కొత్తగా రైతుల నుండి కబ్జా రద్దు ఒప్పంద పత్రాలు చేసుకుంటున్నారు?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి
- త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు పై సీబీఐ విచారణ జరపాలి
- సీబీఐ విచారణ చేయకుంటే బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనన్న విషయం తేటతెల్లం అవుతుంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కుట్రగేట్ అనే ప్రాంతంలో ఆఫీస్ ఏర్పాటు చేసుకొని, మరి ఈ భూములు లాక్కునే కుట్రలు



3లో




04

బంగారుపాళ్యంలో లోకేష్ 'ప్రజా దర్బార్'



06



05

దోషులపై కఠిన చర్య తీసుకోండి



10

రాష్ట్రంలో పేదల పాలిట అక్షయపాత్ర.. అన్న క్యాంటీన్లు



10

ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్‌క్లేవ్- 2024 సక్సెస్



## సింగరేణి కార్మికులకు బోనస్

- దసరాకు ముందే కార్మికుల కుటుంబాల్లో పండగ
- కార్మిక కుటుంబాలకు అందనున్న రూ.796 కోట్లు
- ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు
- తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దసరాకు ముందే బోనస్ ప్రకటించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ప్రకటించారు.

రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు. అనంతరం సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరులకు వివరించారు.

రాష్ట్రానికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికుల శ్రమతో 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 21, సెప్టెంబర్ 2024 ||

## సింగరేణి కార్మికులకు బోనస్

**మొదటి పేజీ తరువాయి..**

సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒక్కొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది సింగరేణి కార్మికులకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒక్కొక్కరికి అదనంగా అందుతున్న మొత్తం రూ.20 వేలు.

### కాంట్రాక్ట్ కార్మికులకూ....

సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. సంస్థలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ తొలిసారిగా రూ.5 వేల బోనస్‌ను అందజేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దసరా పండగకు ముందే ఈ మొత్తాన్ని వారికి అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

### విస్తరణే లక్ష్యంగా...

సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్టు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లో ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1x800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1x800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.



## నెయ్యి నాణ్యతలో రాజీ లేదు

### స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి లడ్డూ ప్రసాదాల తయారీ

### టీటీడీ ఈవో జె.శ్యామలరావు

**తిరుమల, 2024 సెప్టెంబరు 20,మహానాడు:** స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి శ్రీవేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతోపాటు, ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల దైవత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

తిరుమల అన్నమయ్య భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడుతూ, లడ్డూ ప్రసాదంలో నాణ్యత, రుచి ఉండేలా చూడాలని, పవిత్రతను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఆదేశించినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా నూతనంగా టీటీడీ పరిపాలన బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి లడ్డూల నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం ప్రారంభించామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో (లడ్డూ తయారీదారులు) మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపించిందన్నారు.

టీటీడీకి ఐదు మంది నెయ్యి సరఫరాదారులు ఉన్నారన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపారామ్ డైరీ, వైష్ణవి, శ్రీ పరాగ్ మిల్క్ మరియు ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చారన్నారు. నాణ్యమైన నెయ్యిని సరఫరా చేయాలని సరఫరాదారులందరినీ కోరినట్టు చెప్పారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపబడుతుందని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు.

ప్రఖ్యాత ఎన్ డిడిబి సిఏఎల్ ఎఫ్ ఆనంద్‌కు పంపిన నమూనాపై ఎస్-విలువ విశ్లేషణ నిర్వహించబడిందన్నారు. ఇందులో నెయ్యి నాణ్యత ప్రమాణాలు నిర్దేశించిన పరిమాణంలో లేదని నిర్ధారణ అయిందని తెలిపారు. ఇందులో సోయా బీన్, పొద్దుతిరుగుడు, palm kernel fat, lard, beef tallow వంటివి గుర్తించినట్లు చెప్పారు. స్వచ్ఛమైన పాల కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఎస్-విలువ 98.05 మరియు 104.32 మధ్య ఉంటుంది, అయితే పరీక్షించిన నమూనా 23.22 మరియు 116 నుండి గణనీయ వ్యత్యాసాలను చూపిందన్నారు. ఈ నమూనాలు వెజిటబుల్ ఆయిల్ కల్తీని కూడా సూచించాయన్నారు.

టీటీడీకి ల్యాబ్‌లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు లేకపోవడమే నాణ్యత లోపానికి కారణమన్నారు. సరఫరాదారులు ఈ లోపాలను ఆధారంగా చేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేశారన్నారు. ఇటువంటి కల్తీ నెయ్యి సరఫరాలను గుర్తించి అరికట్టడానికి నుడట్ రూ. 75 లక్షల నెయ్యి కల్తీ పరీక్ష పరికరాలను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. నూతన ల్యాబ్ ను వచ్చే డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది" అని ఆయన వివరించారు.

### తాత్కాలికంగా గో ఆధారిత ముడి సరుకుల రద్దు

భక్తుల అభిప్రాయాల మేరకు తిరుమల ఆలయంలో శ్రీవారి నైవేద్య అన్నప్రసాదాలలో వినియోగించే గో ఆధారిత ముడి సరుకులైన నెయ్యి, బెల్లం, బియ్యాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు టిటిడిఈఓ తెలిపారు. ఒక నిపుణుల కమిటిని త్వరలో ఏర్పాటు చేసి వారు అందించే నివేదిక మేరకు ఈ ముడి సరుకులను శ్రీవారి నైవేద్య ప్రసాదంలో వినియోగించాలా లేదా పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రకాశం జిల్లా, మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

### బలవంతంగా సభలకు రావాలనే వేధింపులు లేవు

"నేను చాలా మంది సీఎంలను చూశాను కానీ...గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చారా.? మీ సమస్యలు అడిగి తెలుసుకున్నారా?పరిష్కరించారా? ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించేవారు...ప్రజలు ఎవరూ చూడకుండా పరదాలు కట్టించేవారు. ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి. లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు.

ఆ అరాచకాన్ని భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ అందించాలని నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నాం. ఈ గ్రామంలోనే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి కలిసి సమస్యలు తెలుసుకున్నాం. మీ సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించాలనే మీ వద్దకు వస్తున్నా.

పఠాన్ ఖాజావలి అనే వ్యక్తి ఇంటికి వెళ్లా...ఆయనకు తల్లి, భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అతని తల్లికి రూ.4 వేలు పెన్షన్ వస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో వారి ఇద్దరి బిడ్డలను చదివించలేకపోయారు... వారిని ప్రభుత్వమే చదివిస్తుంది. ఖాజావలి కుటుంబానికి 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది...2 బిల్లులు కూడా మంజూరు చేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.65,150 బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు.ఆ డబ్బులను మీ అందరి సమక్షంలో వారి కుటుంబానికి ఇస్తున్నాం.

దేశంలోనే మొదటిసారిగా ఎన్టీఆర్ పింఛన్ల విధానాన్ని రూ.35 లతో ప్రారంభించారు. తర్వాత దాన్ని నేను రూ.70 లకు పెంచాను. 2014లో అధికారంలోకి రాగానే మళ్లీ రూ.2 వేలకు పెంచాను. ఇప్పుడు రూ.4 వేలకు పెంచాను. యేదాదికి సుమారు రూ.35 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు అవుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్లు కూడా కలిపి జూలైలో రూ.7 వేలు అందించాం.

1వ తేదీన సెలవు రోజు వస్తే ఉద్యోగులు, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఒకరోజు ముందే పింఛన్లు ఇచ్చాం. పేదల సేవలో భాగంగా ప్రతి పేదవాడి ఇంటికి వెళ్లి కష్టాలు తెలుసుకునేలా పింఛన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పెన్షన్లను గత ప్రభుత్వం అస్తవ్యస్థంగా తయారు చేశారు. దొంగ సదరం సర్టిఫికేట్లు తెచ్చుకుని వికలాంగుల కోటాలో పింఛన్లు తీసుకున్నారు.

అర్హులందరికీ పింఛను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ తప్పుడు సర్టిఫికేట్లతో లబ్ధిపొందాలని చూస్తే చర్యలుంటాయి...డాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉద్యోగాలకు ఎసరు వస్తుంది. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉంది. గత ఐదేళ్లు ఊరికో సైకో తయారయ్యాడు. ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు...తాటతీస్తా.

### ఇల్లులేని ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మాణం

'ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లులేవు... వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి. మేము అనుకుంటే 2 లక్షల మందితో సభలు పెట్టొచ్చు...కానీ గ్రామ స్థాయిలో అయితే నేరుగా మిమ్మల్ని కలవొచ్చు.

నేను వచ్చింది మిమ్మలన్ని చూడటానికి...ఎటువంటి ఆర్భాటాలు, హంగులు లేకుండా వచ్చా. ఆర్భాటాలు చేస్తే ఏమీ రాదు. నేను చేసే పనులతో మీ జీవితాల్లో మార్పులు రావాలనేదే ఆలోచన. గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం. ప్రజలు నమ్మి 93 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రాన్ని నిలబెట్టాలి. మీ భవిష్యత్తు బాగుండాలని ఓట్లు వేశారు.

గత పాలకుల విధానాలతో అప్పటికే రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది. మీరు 21 మంది ఎంపీలను ఇవ్వడంతో ఢిల్లీలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. కేంద్రం కూడా సహకరిస్తోంది. మీరు చూపిన చొరవే రాష్ట్రాన్ని నిలబెడుతోంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం

'విచ్చలవిడితనంతో రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు...అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది.

కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు. వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్



గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.

చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రం వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు.విధ్వంసం చేశారు.

శ్రమించి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం. ఎవరో ఒకరు వచ్చి మేము అది చేస్తా...ఇది చేస్తా అంటే నమ్మి ఓట్లు వేస్తున్నారు. దీంతో కుదుటపడుతున్న రాష్ట్రాన్ని మళ్లీ కిందకు లాగుతున్నారు. స్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని వేగంగా చేసుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

### అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి

'మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం...కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. రాజముద్రతో మళ్లీ మీకు




పాసుపుస్తకాలు అందిస్తాం. గత పాలకులు ఏం చేసినా చెల్లుతుంది అని వ్యవహరించారు.

175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం.దుర్మార్గులు వాటిని కూడా గతంలో మూసేశారు. ఇక్కడే గుండ్లకమ్మ ఉంది. మీకు



అవసరమైతే మీ ట్రాక్టర్ తీసుకెళ్లండి, ఎడ్లబండిని తీసుకెళ్లైనా ఇసుక తెచ్చుకోండి. మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి.

కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాల వారు 24 గంటల పాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. నాసిరకం మద్యంతో గత ఐదేళ్లు విచ్చలవిడిగా దోచేశారు. రూ.90 ఉండాల్సిన క్వార్టర్ ధరను రూ.149లకు అమ్మి దోచుకున్నారు. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది. వాటిని కూడా వినియోగించుకుందాం.

పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, 3 పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేంద్రం ఇచ్చింది. 70 ఏళ్ల పైబడిన వారికి రూ.6 లక్షల దాకా ఆరోగ్య బీమా ఇచ్చింది.' అని సీఎం వివరించారు.

### ప్రజలు బుద్ధి చెప్పడంతో ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే ఏమీ చేయలేదని మాటలు

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు...ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా ? ప్రతి మతస్తుడికి ఆ మతంపై విశ్వాసం ఉంటుంది. తిరుమల పవిత్రను గత పాలకులు దెబ్బతీశారు. లడ్డులో కల్తీ నెయ్యి వాడారు. రూ.320లకే నెయ్యి వస్తుందని కల్తీ నెయ్యితో దేవుడుకి నైవేద్యం పెట్టారు. ఇప్పుడు మేం తప్పు చేయలేదు. టెండర్లు పిలిచామని బుకాయిస్తున్నారు.

కనీసం రూ.500 లకు వచ్చే నెయ్యి రూ.320 లకే ఇస్తున్నారంటే ఆలోచించాలి కదా.? ఈ విధంగా ప్రవర్తిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినవా? వైసీపీ ప్రభుత్వంలో ప్రసాదం, దర్శనాలు, అన్నప్రసాదం ఏమీ బాగోలేవు. నేను సీఎం అవ్వగానే టీటీడీలో కొత్త ఈఓను నియమించి ప్రక్షాళన చేపట్టాం. లడ్డులో నాణ్యత పెంచాం. కల్తీ నెయ్యి తెచ్చి తిరుమల పవిత్రను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టాలా.? నంగనాచిగా మాట్లాడే ప్రజలు నమ్ముతారా.? ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి టీటీడీ ఛైర్మన్‌గా చేశాడు... అతని పేరు చెప్పడం కూడా ఇష్టం లేదు. చేసిన తప్పులన్నీ చేసి ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు.' అని మండిపడ్డారు.

### బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు

"మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు...తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు.

ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు...చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను. 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు....నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# భక్తుల చేతుల్లో ఇప్పుడూ అదే 'ఆల్ఫా' లడ్డు..

**మొదటి పేజీ తరువాయి..**

చేస్తున్నారా? మళ్లీ అదే కంపెనీ నేతిని 65 శాతం వాడుతూ, చంద్రబాబు ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారా? లడ్లలో అపచారం బయటపెట్టిన చంద్రబాబును అప్రతిష్ఠపాలు చేయడమే టీటీడీ అధికారుల లక్ష్యమా? 'మరి మీ హయాంలోనూ అదే నెయ్యి వాడుతున్నారు కదా' అని, తెలివిగా రాజకీయ ప్రత్యర్థులకు అస్త్రం అందిస్తున్నారా?


రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసినా, మళ్లీ అదే ఆల్ఫా కంపెనీకి కాంట్రాక్టు దక్కేలా చేశారంటే.. కొండపైన ఇంకా ధర్మారెడ్డి రాజ్యమే నడుస్తోందా? మళ్లీ కొత్తగా టెండర్లు ఎందుకు పిలవలేదు? కూటమి సర్కారులోనూ ఎల్-1గా వచ్చిన నందినీని కాదని, గొడ్డు మాంసం కలిపిన నెయ్యి సరఫరా చేస్తోందని ఆరోపణలెదుర్కొన్న అదే ఆల్ఫాకు టెండరు ఎలా కట్టబెట్టారు? అసలు దేవదాయశాఖ మంత్రి ఉన్నారా? నిద్రపోతున్నారా? ఇవీ.. భక్తప్రపంచం సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు. తిరుమల వెళ్లిన ప్రతి భక్తుడూ లడ్డు ప్రసాదాన్ని భక్తితో ఆరగిస్తాడు. అంతేకాదు. తన తాహతుకు తగినన్ని లడ్లు కొని మరీ, తమ బంధుమిత్రులకు పంచుతుంటాడు. వారు కూడా తాము తిరుమలకు వెళ్లినంత ఆనందంతో, లడ్డును భక్తితో కళ్లకద్దుకుని ఆస్వాదిస్తారు.


పరాయి రాష్ట్రాలు, పరాయి దేశాల్లో అయితే బాలాజీ లడ్డు అంటే ప్రాణం పెడతారు. ముంబయి, ఢిల్లీ లాంటి ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే.. ఆ బాలాజీ లడ్డు ఇచ్చిన భక్తుడిని దేవుడిలా భావిస్తారు. అంత పరమపవిత్రమైన ఆ బాలాజీ లడ్డులో.. గొడ్డు-పంది కొవ్వు- మైదా కలిపారన్న ఆరోపణలు వినే హిందూ భక్తుల హృదయాలు, ఎంత భగ్గుమంటాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది. హిందూ సమాజం ఆవేశంతో రగిలిపోతోంది. ఉత్తరాది-దక్షిణాది..రాష్ట్రాలు-ప్రాంతాలతో సంబంధం లేకుండా హిందువులు రోడ్డెక్కారు. జగన్ దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు.

లడ్ల తయారీలో జరుగుతున్న ఈ అపచారాన్ని బయటపెట్టింది ఎవరో కాదు. స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు. ఆ నివేదిక కూడా అదే చెప్పింది. విచిత్రంగా ఇంకా ఇప్పటికీ అదే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆల్ఫా కంపెనీకే, నెయ్యి కాంట్రాక్టు కొనసాగిస్తున్నారన్న వార్త, కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలుచేస్తోంది.

పాలకులు మారినా, అధికారులదే రాజ్యమన్న సిద్ధాంతమే ఇప్పుడు కొండపైనా రుజువయింది. ఎల్ 1గా వచ్చిన కర్నాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందినికి కాకుండా, ఎల్-2గా వచ్చిన ఆల్ఫా కంపెనీకే మళ్లీ ఆవునెయ్యి కాంట్రాక్టు కొనసాగించడం ద్వారా.. టీటీడీ అధికారులు, ప్రభుత్వ ప్రతిష్ఠను దారుణంగా దెబ్బతీసినట్టయింది.

నిజానికి ఆవు నెయ్యి కోసం గత ఆగస్టులో టె ండరు ప్రకటన విడుదల చేశారు. ఆ మేరకు కర్నాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని ఎల్-1, ఆల్ఫా కంపెనీ




ఎల్-2గా వచ్చాయి. కిలో ఆవునెయ్యిని నందిని కంపెనీ 475 రూపాయలు కోట్ చేస్తే, ఆల్ఫా కంపెనీ 530 రూపాయలకు కోట్ చేసింది.

కానీ అధికారులు రివర్స్ టెండరింగ్‌కు వెళ్లారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్‌ను రద్దు చేసింది. అక్కడే కథ అడ్డం తిరిగి, కొత్త కథ మొదలయింది. రివర్స్ టెండరింగ్‌లో ఆల్ఫా కంపెనీ కిలో నెయ్యి రేటును, 450 రూపాయలకే ఇచ్చేందుకు అంగీకరించింది. దీనితో కర్నాటక నందిని కంపెనీ వెనక్కి తగ్గింది. ఈ విషయం తెలుసుకున్న కర్నాటక సీఎం సిద్దరామయ్య, అధికారులను పిలిచి వారితో చర్చించారు.

స్వామివారి ప్రసాదంలో మన రాష్ట్ర రైతులు తయారుచేసిన నెయ్యి ఉండటం మన అదృష్టమని నచ్చచెప్పి.. బేరసారాల సందర్భంగా రేటు తగ్గించయినా, లడ్లలో మన రాష్ట్ర నెయ్యినే వాడేలా చూడాలని ఆదేశించారు. దానితో నందిని కంపెనీ అధికారులు కూడా 450 రూపాయలకే తాము కూడా నెయ్యి సరఫరా చేస్తామని అంగీకరించారు. అయితే టీటీడీ అధికారులు మాత్రం.. ఎల్-2గా వచ్చిన ఆల్ఫా కంపెనీకే కాంట్రాక్టు కట్టబెట్టారు. తర్వాత మళ్లీ టీటీడీ అధికారులే మనసు మార్చుకుని, ఎల్-1గా వచ్చిన నందినీ కంపెనీకి 35 శాతం మేరకు నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్టు ఇస్తూ... ఫైల్ నెంబర్ టిటిడి-34022(31)/160/2024- ప్రొక్యూర్‌మెంట్‌సెక్షన్-టీటీడీ పేరుతో రిలీజింగ్ ఆర్డర్ ఇచ్చారు. అంటే ఆరకంగా ఆల్ఫాకు 65 శాతం, నందినికి 35 శాతం సరఫరా కాంట్రాక్టు సర్దుబాటు చేశారన్నమాట. సీవీసీ నిబంధనల ప్రకారం.. రేటు తగ్గించిన ఎల్-1కే కాంట్రాక్టు ఇవ్వాల్సి ఉండగా, ఎల్-2కు కేటాయించిన టీటీడీ అధికారుల అజెండా ఏమిటన్నది సుస్పష్టం.

పోనీ టీటీడీ బాసులు పెద్దమనుసుతో ఇచ్చిన ఈ ఆల్ఫా కంపెనీ ఏమైనా, నెయ్యి ఉత్పత్తి చేస్తుందా అదీ లేదు. ఆల్ఫా అనేది ఒక ట్రేడింగ్ కంపెనీ. నె య్యి తయారుచేసే డైరీఫాం కంపెనీల నుంచి కొనుగోలు చేసి, దానికి తన కంపెనీ బ్రాండ్ తగిలించి, వ్యాపారం చేస్తుందన్నమాట. మరి నెయ్యి ఉత్పత్తి చేసే ప్రతిష్ఠాత్మక నందినికి కాకుండా.. ఎక్కడె క్కడి కంపెనీల నుంచి నెయ్యి సేకరించే ఆల్ఫాకు , 65 శాతం సరఫరా కాంట్రాక్టు ఎలా ఇచ్చారో ఇప్పటి టీడీటీ అధికారులే సెలవివ్వాలి. పైగా నందిని అనేది పక్కనే సరిహద్దులో ఉన్న కర్నాటక కంపెనీ. నెయ్యి ట్యాంకర్లు అవసరమైతే, గంటల వ్యవధిలో తిరుమలకు తరలించవచ్చు. అదే ఢిల్లీలోని ఆల్ఫా కంపెనీ తన లారీలను ఎప్పుడు పంపిస్తే, ఎప్పుడు తిరుమలకు వస్తాయన్న కనీస స్పృహ-విజ్ఞానం కూడా, టీటీడీ బాసులకు లేకపోవడమే వింత. పైగా ఇది యుపీలో మాజీ సీఎం, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సన్నిహితుడైన కంపెనీ అని చెబుతున్నారు.

పోనీ.. ఆల్ఫా కంపెనీ సరఫరా చేసే నెయ్యిలో.. గొడ్డు-పంది కొవ్వు ఉందని, గుజరాత్ ల్యాబ్ నిర్ధారించిన తర్వాతయినా టీటీడీ బాసులు మేల్కొని.. దాని కాంట్రాక్టు రద్దు చేయకపోవడమే ఆశ్చర్యం. లడ్ల తయారీలో జరుగుతున్న కిరాతకాలను స్వయంగా చంద్రబాబు బయట ప్రపంచానికి చెప్పేంతవరకూ, టీటీడీ బాసులకు అది తెలియకపోవడం ఒక దుర్మార్గమైతే.. తెలిసిన తర్వాత కూడా, వాటి కాంట్రాక్టు రద్దు చేయకపోవడం నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం.

ఇంకో దారుణమేమిటంటే.. తిరుమల లడ్లలో నెయ్యి సరఫరా చేస్తున్న ఆల్ఫా అనే కంపెనీకి, హలాల్ సర్టిఫికెట్ ఉండటం. మాంసం తయారుచేసి, వాటిని ఎగుమతి చేసే కంపెనీలకే హలాల్ సర్టిఫికెట్ ఇస్తుంటారు. మరి అలాంటి హలాల్ సర్టిఫికె ట్ ఉన్న ఆల్ఫా కంపెనీకి, హిందువులు భక్తితో పూజించే తిరుమల ప్రసాదం తయారీకి నెయ్యి కాంట్రాక్టు ఎలా ఇచ్చారన్నదే ప్రశ్న.

అంటే దీన్ని బట్టి.. ప్రభుత్వ ప్రతిష్ట ఎలా మంటకలిసినా టీటీడీ బాసులకు అనవసరమన్నమాట. ఇలాంటి దారుణాలు బయటకు వస్తే, ప్రభుత్వ ప్రతిష్ఠ దారుణంగా దెబ్బతింటుందని భయపడి, దిద్దుబాటుకు దిగలేదంటే.. చంద్రబాబునాయుడు ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే సిద్ధమయినట్లు కనిపిస్తూనే ఉంది. అంటే.. అంతా అనుకున్నట్లు.. ఇప్పటికీ కొండపై ధర్మారెడ్డి రాజ్యమే నడుస్తోందా?!

కాగా తాజా పరిణామాల నేపథ్యంలో.. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఏం చేస్తున్నారంటూ, సోషల్‌మీడియాలో హిందువులు ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు. మంత్రిగారు పనిచేస్తున్నారా? నిద్రపోతున్నారా? టీటీడీలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదా? లేదా పట్టించుకోరా? ఆ రెండూ కాకపోతే టీటీడీలో జోక్యం చేసుకునేంత సీన్ లేదా? ముందు ఆ ఆల్ఫా కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయించండి సార్.. అంటూ కామెంట్లు కురిపిస్తున్నారు.

కాగా దీనికి సంబంధించి చంద్రబాబునాయుడు బయటపెట్టిన రహస్యాన్ని, జాతీయ-రాష్ట్ర స్థాయి మీడియా దృష్టికి వెళుతున్న టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, టీటీడీ నేత, బలిజనాడు కన్వీనర్ డాక్టర్ ఓవి రమణ.. టీటీడీలో జరుగుతున్న ఇలాంటి అకృత్యాలను ఈఓ, జేఈఓ దృష్టికి తీసుకువెళ్లేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. టీటీడీ వ్యవహారాలపై సుదీర్ఘ అనుభవం ఉన్న రమణ.. గతంలో పర్చేంజి కమిటీలో కూడా పనిచేశారు. నిజానికి ఆల్ఫాకు నెయ్యి కాంట్రాక్టు ఇవ్వడాన్ని ఆయన తొలి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. లడ్డు తయారీలో బటర్ ఎలా వాడతారని రమణ గతంలోనే నిలదీసిన విషయం తెలిసిందే.


జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 21, సెప్టెంబర్ 2024 ‖


వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసిన జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్

## బీసీలను ఓటు బ్యాంకుగా చూడవద్దు

- కామారెడ్డి డిక్లరేషన్ పూర్తిగా అమలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది
- శాసన మండలిలో ప్రతిపక్ష నేత ఎస్.మధుసూదనాచారి, మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్

హైదరాబాద్,మహానాడు: పీసీసీ అధ్యక్షుడుగా వారం రోజులు కూడా కాని కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దమ్ముందా అని మాట్లాడడం తగదు.అన్ని పార్టీల నుంచి వచ్చిన రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా చేసింది. నిఖార్సయిన కాంగ్రెస్ వాది వీహెచ్ ను కాదని ఇతరుల్ని ముఖ్యమంత్రి చేశారు. బీ ఆర్ ఎస్ గురించి



మాట్లాడడాన్ని ఖండిస్తున్నాం..

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సహా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోంది. బీసీ డిక్లరేషన్ కోసం జరుగుతున్న పోరాటంతోనే, మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ అధ్యక్ష పదవి వచ్చింది.ప్రతి ఏటా బీసీలకు 20 వేల కోట్ల కేటాయింపు అని అందులో సగం కూడా కేటాయించలేదు. ఆర్థిక సంవత్సరం పూర్తయితే కాంగ్రెస్ బండారం బయటపడుతుంది.

దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ బీసీల గణన చేయలేదు.చరిత్రలో బీసీలను కేవలం ఓట్ల కోణంలోనే చూసిన కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా వ్యవహరించింది. కామారెడ్డి డిక్లరేషన్ పూర్తిగా అమలయ్యే వరకు బీ ఆర్ ఎస్ పోరాడుతుంది.

బీసీలను ఓటు బ్యాంకుగా చూడవద్దు. అన్యాయం చేసి ప్రతిఘటన ఎదుర్కోవద్దు. కేసీఆర్ హయాంలో బీసీల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారు. దేశంలో మెజార్టీ ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని, కేసీఆర్ 2004 లోనే అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కోరారు. రాజకీయంగా కూడా బీసీలకు కేసీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారు.

తొలి ప్రభుత్వంలోనే రెండు చట్టసభల అత్యున్నత పదవులను బీసీలకు ఇచ్చిన నేత కేసీఆర్. పలుకుబడి ఉంటే మహేష్ కుమార్ గౌడ్ బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సీఎంపై ఒత్తిడి తీసుకురావాలి.

## త్వరలోనే మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ నియామకం

- సంఘ నేతలకు మంత్రి కొండా హామీ

హైదరాబాద్, మహానాడు: మున్నూరు కాపు కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని కోరుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం శుక్రవారం మంత్రి కొండా సురేఖని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకుపోవాలని వారు మంత్రి సురేఖను కోరారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో,



పలు జిల్లాలకు చెందిన మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు, ఈ సందర్భంగా మంత్రి సురేఖ ని సత్కరించారు.


ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాపుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకుపోయి, త్వరిత కాలంలోనే మున్నూరు కాపు కార్పొరేషన్‌కు ఛైర్మన్ నియమించేలా చర్యలు చేపట్టడంతో పాటు, మున్నూరు కాపుల సంక్షేమం పై చర్చిస్తానని మంత్రి స్పష్టం చేశారు.

మున్నూరు కాపు కార్పొరేషన్‌ను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లో ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు.

## వెల్లటూరులో 'ఇది మంచి ప్రభుత్వం'

### ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరు

వేమూరు, మహానాడు: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరై, ఇంటింటికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు 100 రోజుల ప్రభుత్వం చాలా బాగుంది అన్నారు. ఇంకా గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వివరించారు. త్వరలోనే అవన్నీ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి కూటమి



ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేశారు. కాబట్టే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితం అయ్యారన్నారు. అవినీతి, దోచుకోవడం తప్పితే గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదు... ప్రజలకు మంచి చేయకపోతే ప్రజలు ఎలా బుద్ధి చెప్తారో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలి. జగన్మోహన్ రెడ్డి పాలల్లో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయింది.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్ర యువతకి భవిష్యత్తు ఏంటో తెలీదు... గంజాయికి అలవాటు చేశారని విమర్శించారు.







## సంచలనాలకు వేదికగా

# పవన్ పాలన

### 100 రోజుల్లో డిప్యూటీ సీఎం నిర్ణయాల పెను సంచలనం

అమరావతి, మహానాడు: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో అప్పుడు.. ఇప్పుడు, ఎప్పుడూ తాను కీలకమని చాటుకోవడంతో పాటు పాలనాపరమైన నిర్ణయాల్లో ఆయన సంచలనాలకు వేదికగా మారారు. గడిచిన వంద రోజుల్లో ఉప ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు రాజకీయాల్లో తలపండిన నేతలకు సైతం సాధ్యం కాని రీతిలో ఆయన ఇటు ప్రభుత్వంలోనూ.. అటు పార్టీలోనూ పెను సంచలనంగా మారారు. ఓవైపు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలకు మరింత ప్రాధాన్యత పెంచేలా నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రధానంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో డిప్యూటీ సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్లకు తిరిగి సర్వాధికారాలు దక్కేలా చేశారు. గతంలో కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని దీన స్థితిలో ఉన్న పంచాయతీల పాలనను ఆయన కేవలం 100 రోజుల వ్యవధిలోనే గాడిలో పెట్టి తానంటే ఏమిటో చాటుకున్నారు. పంచాయతీల్లో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం నుంచి ప్రత్యేకంగా నిధులను కూడా మంజూరు చేయించారు.

ప్రస్తుతం పల్లెలు అభివృద్ధి బాట వైపు పయణిస్తున్నాయి. కేవలం వంద రోజుల వ్యవధిలోనే పల్లె మార్పుకు పవన్ శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పల్లెలు వేదికగా చేసుకునే చేపట్టాలని ఆయన ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో



భేష్ అనిపిస్తున్న పవన్ ఎన్నికలకు ముందు ఉన్న దూకుడుకు భిన్నంగా ఆయన స్టైల్ను మార్చేసుకున్నారు.

స్వభావానికి ఎన్నికలకు ముందు ఆయా సభలు, సమావేశాల్లో ఆవేశ భరితమైన ప్రసంగాలు, దూకుడుగా వాడి వేడి తూటాల్లాంటి మాటలతో ప్రత్యర్థులకు చెమటలు పట్టించిన పవన్... డిప్యూటీగా బాధ్యతలు చేపట్టాక అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు అవుతూ ఆయా శాఖల పరిధిలో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి తనకు తెలియకపోతే ఆ శాఖ పరిధిలో ఏం జరుగుతుందో స్వయంగా వెళ్ళి పరిశీలించి అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే ఆటవీ శాఖలో కూడా పెను మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎర్రచందనం చెట్లు నరికివేత, అక్రమ రవాణా, అటవీ సంపద కొల్లగొట్టడం వంటి అక్రమాలపై ఆయన ఉక్కుపాదం మోపారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఉప ముఖ్యమంత్రిగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖల్లో అతి తక్కువ సమయంలోనే పవన్ కల్యాణ్ తన మార్క్ చాటుకున్నారు.














## ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పులో

# బిగ్ బ్రదర్స్ దందా

హైదరాబాద్,మహానాడు: ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ మార్పు వెనుకాల కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఉన్నారని, రైతుల నుంచి అక్రమంగా భూములు లాక్కుంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆయన శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక విషయాలు వెల్లడించారు. "రీజినల్ రింగ్ రోడ్ దక్షిణభాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరలేపుతోంది. కేంద్ర నిధులతో చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని, కేసీఆర్ ఒప్పించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్ మెంట్ ఆమోదం పొందింది, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు.

దక్షిణ భాగం అలైన్ మెంట్ కూడా గతంలోనే ఖరారు చేశారు, ఆమోదముద్ర పొందాల్సి ఉంది. స్వలాభం ఉందా లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల్లో చూసుకొంది. స్వలాభం కోసం రీజినల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మారుస్తూ, పేదల భూముల్లో నుంచి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణ భాగం భూసేకరణ, రోడ్డు కోసం రాష్ట్రం 2500 కోట్లు, కేంద్రం 12,500 కోట్లు ఖర్చు పెట్టాలి.

కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్‌మెంట్ మారుస్తున్నారు. సాగర్ రోడలో గొల్లపల్లి గ్రామం నుంచి కర్మపల్లి గ్రామానికి 2కిమి, శ్రీశైలం రోడ్డులో కాటన్ మిల్ నుండి ఆమన్గల్ దాటి దాదాపు నాలుగు కిలోమీటర్లు దూరానికి మార్చారు. ఫోర్త్ సిటీ సౌలభ్యం కోసం అలైన్మెంట్ మారుస్తున్నామని అన్నారు.

ఫోర్త్ సిటీ, పాత అలైన్ మెంట్ మధ్య దూరం 10 కిలో మీటర్లు ఉంటే, కొత్త అలైన్ మెంట్ మధ్య దూరం 12 కిలో మీటర్లు అయింది. అలైన్మెంట్ మార్పుతో ఫోర్త్ సిటీకి దూరమైంది. అమన్ గల్ వద్ద 400 ఎకరాల కుందారం భూములను పేదలు సాగు చేసుకుంటున్నారు. రాజ వంశీయులతో బేరం చేసుకొని పేదలను వెల్లగొట్టి కాంగ్రెస్ నేతలు భూములు ఆక్రమిస్తున్నారు, అక్కడ బిగ్ బ్రదర్స్ పేర్లు చెబుతున్నారు.

జనవరి నుంచే పేద రైతుల నుంచి కబ్జా రద్దు ఒప్పందాలు చేసుకుంటూ భూములు లాక్కుంటున్నారు. కబ్జా రద్దు ఒప్పందం మొదటిసారి చూస్తున్నాం. అలైన్మెంట్ మారి కాంగ్రెస్ ఎమ్మెల్యే గ్రామం మీదుగా ఎలా వెళ్తోంది? మాడుగుల గ్రామం సీఎం బంధువులది, అక్కడ ఏం జరుగుతోంది? చేవెళ్ల మార్గంలో అంగడి చిట్టెంపల్లి నుంచి ఐదు కిలోమీటర్లు జరిగి మన్నెగూడ క్రాస్ రోడ్స్ కు మార్చారు. మన్నెగూడ సమీపంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, కాంగ్రెస్ నేతల భూములు ఉన్నాయని ప్రజలు చెప్తున్నారు... బిగ్‌బ్రదర్స్ భూములు సేకరించి పెట్టుకున్నారని అంటున్నారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో నాలుగు చోట్ల అలైన్ మెంట్ మార్చడం వెనకాల మతలబు ఏమిటి?

కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్ మెంట్ మారుస్తున్నారు. ఇందులో బిగ్ బ్రదర్స్ హస్తం ఉంది. మాడుగుల గ్రామం లో సీఎం బంధువుల భూములు ఉన్నాయి. ఎందుకోసం అలైన్ మెంట్ మారుస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతోంది. అలైన్మెంట్ మార్పు పై శ్వేత పత్రం విడుదల చేయాలి.

మొదటి అలైన్మెంట్ తో ఎలాంటి గొడవ లేదు, ఇప్పుడు అందరూ ఇబ్బంది పడుతున్నారు.అలైన్మెంట్ మారుస్తూ పోతే కేంద్రం ప్రాజెక్టు టేకప్ చేయకపోవచ్చు కూడా. కేంద్రం చేయకపోయినా సరే, రోడ్డు మా భూముల గుండా పోవాల్సిందే అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తెలంగాణ పై 12500 కోట్ల అప్పుల భారం వేసి, ప్రజల్ని అప్పుల ఊబిలోకి నెట్టైనా సరే ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టాలని భావిస్తున్నారు.

కుట్ర గేట్ అనే ప్రాంతంలో ఆఫీస్ ఏర్పాటు చేసుకొని, మరి ఈ భూములు లాక్కునే కుట్రలు చేస్తున్నారు. పాత అలైన్ మెంట్ కొనసాగించాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా జోక్యం చేసుకొని పేదలు, గిరిజనుల బాధలు అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం మార్చాలని అనుకుంటే పూర్తి పారదర్శకంగా, పేదలకు మంచి పరిహారం ఇచ్చి చేయాలి.

అలైన్మెంట్ మార్పు వెనకాల దందాలు, అరాచకాలు ఉన్నాయి. ఎవరి భూముల కోసం అలైన్ మెంట్ మార్పు జరుగుతోంది? అన్ని అంశాలు బయటకు రావాలంటే, సీబీఐ విచారణ చేపట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కోరుతున్నాను. ఎవరి ప్రమేయంతో అలైన్ మెంట్ మారుస్తున్నారు?ఎవరికి మేలు జరుగుతోంది? ప్రజలకు తెలియాలి. ప్రజలకు ఉన్న అనుమానాలను సీఎం, ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. అలైన్మెంట్ మార్పు వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలి. సీబీఐ విచారణ చేయకపోతే కాంగ్రెస్, భాజపా ఒక్కటే అని భావించాల్సి వస్తుంది.

4
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 21, సెప్టెంబర్ 2024 ॥

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఇబ్రహీంపట్నం) ఛైర్మన్ వెంకట్ రావు.





వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసిన భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామక్రిష్ణ.













# బంగారుపాళ్యంలో లోకేష్ 'ప్రజా దర్బార్'


- ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

బంగారుపాళ్యం, మహానాడు:

యువగళం పాదయాత్ర హామీ డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి బంగారుపాళ్యం వచ్చిన విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఉదయం ఎస్ ఎల్ వి కల్యాణ మండపంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. అంగన్ వాడీలు 42 రోజుల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాల ఆధారంగా పెండింగ్ లో ఉన్న జీవో ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

బంగారుపాళ్యం మండలం, టేకుమందకు చెందిన వడ్డి గోవిందమ్మ ఎలాంటి అండా లేని తన మనవరాలి ఆలనాపాలనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని కోరారు. జీవో 117 రద్దుతో పాటు సీపీఎస్ పై నిర్ణయం తీసుకోవాలని, డీఎస్సీ 2023 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన స్టాఫ్ నర్స్ నియామకాల్లో జరిగిన అక్రమాలను సరిదిద్ది న్యాయం చేయాలని రామసముద్రంకు చెందిన ఎస్.దివ్య కోరారు. విద్యాశాఖలో సీఆర్ఎమ్ టీలను రెగ్యులర్ చేయాలని ఏపీ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.


ఐరాల గ్రామంలో షాదీమహల్ పెండింగ్ పనులు పూర్తిచేసిన తమకు గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదని, పరిశీలించి బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్.జలీల్ బాష కోరారు. తిరుపతిలో హథీరాం బావాజీ అన్యాక్రాంత భూములను బంజారాల ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు ఏర్పాటుచేయడంతో పాటు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీ స్వామి హథీరామ్ బావాజీ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.







































జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 21, సెప్టెంబర్ 2024 ‖

## వైద్య ఆరోగ్య పరిస్థితులపై ముగ్గురితో బిఆర్ఎస్ కమిటీ

- హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు రాష్ట్రంలోని పలు అసుపత్రులను సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న కమిటీ
- మాజీ ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ రాజయ్య అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో త్రిసభ్య కమిటీ

హైదరాబాద్,మహానాడు:

గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపైన భారత రాష్ట్ర సమితి ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు.



పార్టీ ఏర్పాటు చేసిన ఈ కమిటీ మాజీ ఉప ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ రాజయ్య తో పాటు మాజీ ఎంఎల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎంఎల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కమిటీలో ఉంటారు. డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీ గాంధీ ఆసుపత్రి తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రులను సందర్శించి, అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

## భారతీయ సంస్కృతిలో హస్తకళలు ఒక భాగం

- కులవృత్తుల నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ ఫ్లాట్ ఫారంకి తీసుకురావడం జరిగింది
- వార్ధా, మహారాష్ట్ర స్వాలంబి గ్రౌండ్ నందు నిర్వహించిన తొలి వార్షిక కార్యక్రమం లో పాల్గొన్న పిఎం
- వర్చువల్ కార్యక్రమం ద్వారా జిల్లా నుంచి పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



రాజమహేంద్రవరం,మహానాడు:

మన భారతీయ సంస్కృతితో ముడిపడి వున్న హస్త కళలను కాపాడుకుంటూ ఆ వృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రోత్సహాన్ని అందించే దిశగా పిఎం విశ్వకర్మ అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ మొదటి ఏడాది పురోగతి ప్రారంభ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి స్వాలంబి గ్రౌండ్, వార్ధా, మహారాష్ట్ర నుంచి పాల్గొనడం జరిగింది. జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపం నుంచి వర్చువల్ విధానంలో వీక్షించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎం పి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. ఆధునిక ఉపకారణాల్లో నైపుణ్యత, అభివృద్ధికి మార్గ సూచికని, నైపుణ్యం తోనే దేశం యొక్క నవనిర్మాణ దిశగా సాధ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతిలో హస్త కళలు ఒక భాగం అన్నారు. హస్త కళలపై ఆధారపడిన చేతి వృత్తి కళాకారులు ఎదుర్కొనే వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వారికి ఆయా హస్త కళల్లో నైపుణ్యత తో కూడిన శిక్షణ అందించి లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు.

వంశ పారంపర్యంగా వస్తున్న కుల వృత్తులు మన సంస్కృతితో ముడిపడి ఉండటంతో వాటికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమాల ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా రూ.500 ఉపకార వేతనం, శిక్షణ పూర్తయిన తర్వాత రూ.15 వేల కిట్స్ అందించడం తో పాటు, బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో 13 హస్త కళలను గుర్తించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కులవృత్తుల ప్రోత్సహించే ఉద్దేశంతో నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ ఫ్లాట్ ఫారంకి తీసుకురావడం జరిగిందన్నారు. ఎంపిక కాబడిన ఆయా వృత్తులు వారు పంచాయితీలు ద్వారా నేరుగా జిల్లా కలెక్టర్‌కి అక్కడ నుంచి రాష్ట్ర స్థాయి కమిటీ కి తదుపరి బ్యాంకుకు పంపడం జరుగుతుందన్నారు. వీరు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యంతో పాటు ఆన్లైన్ సౌకర్యాన్ని రిజిస్ట్రేషన్ నుంచి బిజినెస్ వరకు జిల్లా స్థాయి కమిటీ ఆద్వర్యంలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో వివిధ వృత్తులకు సంబంధించి 1427 మంది ఎంపిక కాగా వీరిలో 1251 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్నావారిలో మరో 1209 మంది కొత్తగా పేర్లు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

బి జే పి మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ.. పి ఎం విశ్వకర్మ పథకంలో శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్స్‌ను అందించిరు. లక్ష రూపాయల రుణాన్ని కూడా అందించడం జరుగు తుందన్నారు. ఈ పథకం ద్వారా శిక్షణ పొందుతున్న చేతి వృత్తి కళాకారులు దినదిన ప్రవర్ధమానం చెంది వ్యాపారులుగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో 5 గురికి ఒక్కొక్కరికి రు.లక్ష రూపాయలు చొప్పున బ్యాంక్ ద్వారా మంజూరు చేసిన రుణాల చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డివి ప్రసాద్, యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ. విశ్వేశ్వరరావు, ఎస్బీఐ ఆర్ ఎం శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్మెంట్ జెడి శాంతి, శ్రీ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముసునూరి సునీల్, డిఎస్డిఓ కొండలరావు, ఓబిసి సతీష్, బి జెపి స్టేట్ ప్రెసిడెంట్ రేలంగి శ్రీదేవి, విశ్వకర్మ ప్రోగ్రాం ఆర్గనైజర్ సత్య సాయి, డి ఆర్ డి ఎ పీడీ - ఎన్ వివిఎస్ మూర్తి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రజల్ని గాలికొదిలేసి మంత్రి కుటుంబం విహార యాత్రలు

- వరదల్లో బాధితులకు సహాయం అందడంలేదు
- కోదాడలో సాగర్ ఎడమ కాలువకు మరమ్మతు చేయడంలేదు
- పంటకు నీళ్లు అందక రైతులు నష్టపోతున్నారు
- మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్ ,నోముల భగత్, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్




హైదరాబాద్,మహానాడు:

ఖమ్మంలో వర్షాల కారణంగా కాలువలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న వాటిని వెంటనే రిపేర్ చేయాలి. కోదాడలో సాగర్ ఎడమ కాలువకు మరమ్మతు చేయడంలేదు. నీటిపారుదల శాఖ మంత్రి సొంత నియోజక వర్గం అయినప్పటికీ పనులు జరగడంలేదు.

ప్రభుత్వాన్ని బర్తరఫ్ చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నాం. పంటకు నీళ్లు అందక రైతులు నష్టపోతున్నారు. ప్రజల్ని గాలికొదిలేసి మంత్రి కుటుంబం విహార యాత్రలు చేస్తున్నారు. వరదల్లో బాధితులకు కనీస సహాయం అందడంలేదు.

ముఖ్యమంత్రి, మంత్రులు పదవులను కిరీటం సోకుగా భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజలను పట్టించుకునే వారే కరువయ్యారు. నల్లగొండ జిల్లా లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పాలన తో ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ హామీల ను నమ్మి మోసం పోయాం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో టైంకి రైతు బంధు వచ్చేది. నదుల్లో నీళ్ల లేవు. బోరు బావిలపైనే జనం ఆధార పడాల్సిన అవసరం ఏర్పడింది. భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. తిరిగి ఫ్లోరైడ్ బారిన పడే ప్రమాదం ఉంది. రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండాలి.

## సమ్మె విరమించిన ఆరోగ్య మిత్రలు

- మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో క్యాడర్ మార్పు, వేతనాల పెంపు
- గత 10 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిష్కరించడంతో కృతజ్ఞతలు తెలిపిన ఆరోగ్య మిత్రలు
- ఆరోగ్య మిత్రలు సమ్మె విరమిస్తూ యధావిధిగా విధులలో హాజరవుతున్నట్లు లేఖ విడుదల చేసిన సంఘం నాయకులు



హైదరాబాద్,మహానాడు:

రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలు గత 2 రోజులుగా (సెప్టెంబర్- 18 రోజు నుండి) సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో, ఆరోగ్య మిత్రల స్టేట్ కమిటీ నాయకులతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ, హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో సుదీర్ఘ చర్చలు జరిపారు.

గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య మిత్రల ప్రధాన డిమాండ్డైనా క్యాడర్ మార్పు, వేతనం పెంపుదల పై ప్రత్యేక చొరవతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించి క్యాడర్ మార్పు (డేటా ఎంట్రీ ఆపరేటర్) ను అంగీకరిస్తూ వేతనాన్ని 15,600 నుండి 19,500కు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అలాగే, ఏరియర్స్ చెల్లించటానికి, సమ్మె కాలంలో OD క్రింద వేతనాలు చెల్లించాలని ట్రస్ట్ సీఈవోకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆరోగ్య మిత్ర సమ్మె విరమిస్తున్నట్లుగా మంత్రికి తెలియజేశారు. అధికారికంగా వారి యూనియన్ తరపున సమ్మె విరమణ పై లేఖ ను విడుదల చేశారు.

## శతాబ్దాల నమ్మకం మీద
# వైకాపా చేసిన వికృత అపచారం

98 రన్స్ వద్ద డిఫెన్స్ బదులు, బాబు కొట్టిన షాట్‌కు బంతి కనిపించడం లేదు. కూటమి ఎమ్మెల్యేలతో 98వ రోజు మీటింగ్ పెట్టారు. వందరోజుల మైలు రాయిని చేరుకోబోతున్న తమ పాలన గురించి, ప్రజల వద్దకు పండగలా ఎలా తీసుకు వెళ్లాలి అని చర్చ జరిగింది. చంద్రబాబు పడుతున్న కష్టం, పనిలో ఆయన వేగం, చేసిన మంచిపనుల గురించి పవన్ కల్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ మాట్లాడడం గట్రా జరిగింది.




చివర్లో నాయుడు ఆవేదనతో, శ్రీవారి ప్రసాదంకు వాడే నెయ్యిలో అనిమల్ ఫ్యాట్ కూడా వుందని బాధపడుతూ చెప్పారు. క్షణాల్లో అణుబాంబు పొగలా వ్యాపించింది. ఇది నిజమా? అసలు ఆ మాట ఆయన అన్నాడా? సంచలనం కోసం ఏదో ఫేక్ వార్త అయ్యుంటుందని అనుకొన్నారు అంతా.

కాసేపటికి ఆయన మాట్లాడిన వీడియో బయటకు వచ్చింది. కానీ ఆలోపే సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి.. చంద్రబాబు మహాపాపం చేశాడు. దేవుడి ప్రసాదం గురించి దారుణమైన మాటలు మాట్లాడాడు అంటూ తీవ్రంగా ప్రతిస్పందించారు. ఇటు టిడిపిలో నాయకులు కూడా వారి విమర్శలకు వెంటనే ఎవరూ స్పందించలేదు.

అప్పటికి 98 పరుగులు పూర్తి చేసిన నాయుడు, క్రీజు వదిలి ముందుకు వచ్చాడు. వైకాపా భలే విసిరింది బంతి అనుకొన్నారు అంతా.

తెల్లారింది. మీడియాలో వచ్చిన ఆ వార్తల గురించి జనం చదువుకొన్నారు. చర్చ మొదలైంది. కాస్త పొద్దెక్కింది, ఆనం మీడియా సమావేశం పెట్టాడు. నెయ్యి శాంపిల్స్ మీద చేయించిన ల్యాబ్ రిపోర్టులు బహిర్గతం చేశాడు.

98వ పరుగు వద్ద నాయుడు కొట్టిన బంతి కనిపించక, బైర్లు కమ్మినట్లుగా.. వైకాపా మొహాల్లో నెత్తురు చుక్క లేదు. ఎలా తలెత్తుకోవాలో కూడా తెలియలేదు. ఎంత బొంకితే.. ఎంత స్వరం పెంచితే.. అంత జనం అసహ్యించుకొనే మహాపాపం మరి.

ఎన్ పెరుమాలే.. అని తమిళనాడు భక్తుల నుండి, బాలాజీ అని కొలిచే ఉత్తరాది వరకే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన కలియుగ వైకుంఠం విషయంలో, వైకాపా చేసిన అపచారం గురించి బయటకు చెప్పకపోతే.. ఈ రాక్షసులు చేసిన మహాపరాధం సహించడానికి అది అమరావతి, పోలవరం లాంటి విధ్వంసాలు కాదు. కోట్లాది భక్తుల తరతరాల శతాబ్దాల నమ్మకం మీద, వైకాపా చేసిన వికృత అపచారం. దేశం మొత్తం దీని గురించి చర్చ మొదలైంది.

అయ్యో అని వైకాపాకు ఓటేసిన వారి నుండి ...ఇలాంటి వారని తెలియక సహకరించామే అనే అంతర్మథనం గల్లీ నుండి ఢిల్లీ వరకు. ఈ ఘోరాన్ని చేసి ఇంకా బుకాయిస్తున్న ఆ దుర్మార్గులను చూస్తూ.. పశ్చాత్తాప పడుతూ ప్రాయశ్చిత్తంగా.. గోవిందా మమ్మల్ని మన్నించు, మా పాపాన్ని క్షమించు అంటూ మనసులో స్మరిస్తున్నారు.

చంద్రబాబు నాయుడి చేత శ్రీవారు ఈ మాటలు చెప్పించి వుండకపోతే.. ఏడు కొండలను కూడా రిషికొండల లెక్క గొరిగి ప్యాలెస్లు కట్టుకొనేవాడు జగన్, భవిష్యత్తులో.

- చాకిరేవు

## వైసీపీ డైనోసర్ పార్టీ

- బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

విజయవాడ,మహానాడు:

కూటమి ప్రభుత్వం 100రోజుల పరిపాలన అలాగే మూడోసారి మోదీ ప్రధాని దేశ అభివృద్ధి. ఏపీ రాజధాని అమరావతి కోసం కేంద్రం సహాయ సహకారాలు అందించటం. పోలవరం నిర్మాణం , రైల్వే జోన్ లు , విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కొరకు నిర్ణయాలు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్స్ పంపిణి, ఉద్యోగస్తులకి టెన్షన్ గా జీతాలు ఇస్తున్నాం.

జల జీవన్ మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నారు.గ్రామ పంచాయతీ ల అభివృద్ధి కొరకు, రాష్ట్రానికి కేంద్రం నుంచి పేదల కొరకు ఇళ్ళు నిర్మాణం కోసం నిధులు కేటాయించారు.వైసీపీ డైనోసర్ పార్టీ. తిరుమల లడ్డులో కల్తీ చేసి అవినీతికి పాల్పడ్డారు. గత ప్రభుత్వ పాలన దోపిడీ విధానాన్ని అవలంభించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి దిశగా వెళ్తుంది.

పారిశ్రామిక వాడలు, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి, ఎయిర్పోర్ట్ ఆధునికరణ ఇలా అనేక విధాలుగా రాష్ట్రం అభివృద్ధి కొరకు నిధులు కేటాయిస్తూనే ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త సమన్వయంతో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తాయి. ఎడ్యుకేషన్ కు కూడా కావలసిన నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్న కాంటీన్ లో 5 రూపాయలకు మంచి భోజనం అందిస్తున్నాం. ఓటరు పాస్ ఐనాడు, జగన్ మోహన్ రెడ్డి ఫెయిల్ ఐనాడు. జమిలి ఎన్నికలు మంచి నిర్ణయమే.




పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం కొట్టుకుపోయి ఉంటే మల్లన్న సాగర్‌లో
# 21 టి.ఎం.సిల నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

- కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇంత పసుపు కుంకుమ వేసి మీ పాపాన్ని ప్రాయశ్చిత్తం చేసుకోండి
- కాళేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి పంటలో కేసీఆర్ పేరు ఉంది
- ఎప్పటిలోగా చేప పిల్లల పంపిణీ చేస్తారో ప్రభుత్వం చెప్పాలి
- మల్లన్న సాగర్ కు రికార్డు స్థాయిలో 21 టీఎంసీల నీరు విడుదలైన సందర్భంగా ప్రాజెక్ట్‌ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్, మహానాడు:

కెసిఆర్ కట్టించిన మల్లన్న సాగర్ 21 టీఎంసీల నీటితో ఒక సముద్రంలాగా కనిపిస్తుంది. ఈ దృశ్యాన్ని చూసి కడుపు నిండినంత సంతోషం కలిగింది. కొంతమంది కాళేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని, కాళేశ్వరం మునిగిపోయిందనే వాళ్ళకి చెంపపెట్టు లాంటి సమాధానం నిండిన మల్లన్న సాగర్ చెబుతున్నది.

లక్ష కోట్లు వృధా అయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పోయిందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు అబద్ధం అని, గలగల పారుతున్న గోదావరి నీళ్ళే సమాధానం చెబుతున్నాయి. కాళేశ్వరం కొట్టుకుపోయి ఉంటే ఈరోజు మల్లన్న సాగర్ లో 21 టి.ఎం.సిల నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయని కాంగ్రెస్ నాయకులను అడుగుతున్నాను?

ఎల్లంపల్లి నుంచి లక్ష్మీ బ్యారేజ్ నుంచి అన్నపూర్ణ మ్యారేజ్ నుంచి రంగనాయక సాగర్ నుంచి మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే, అది కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండడంవల్లే సాధ్యమైంది.

మల్లన్న సాగర్ నిండుకుండలా ఉంది అంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం కాదా అని అడుగుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి పంటలో కేసీఆర్ పేరు ఉంది. ప్రతి రైతు గుండెల్లో కేసీఆర్ పేరు నిలబడి ఉంటది.

కాళేశ్వరం కొట్టుకుపోయిందనే మూర?పు ప్రచారాన్ని కాంగ్రెస్ మానుకోవాలి. కెసిఆర్ కట్టించిన అన్నపూర్ణలో మూడు టిఎంసిలు, రంగనాయక సాగర్ లో మూడు టీఎంసీలు, మల్లన్న సాగర్లో 21 టీఎంసీలు నింపుకున్నాం. కొండపోచమ్మ లో పది టీఎంసీల నీళ్లు నింపుకున్నాం అంటే ఇది కేసీఆర్ కృషివల్లే సాధ్యమైంది.

కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్, మాదేమో రైతులకు నీళు ఇయ్యాలనే తపన. మాది వాటర్ డైవర్షన్, కాంగ్రెస్దేమో అటెన్షన్ డైవర్షన్. 21 టి.ఎం.సిలతో సముద్రాన్ని తలపించే మల్లన్న సాగరే కాళేశ్వరానికి సజీవ సాక్ష్యం.

కాంగ్రెస్ నాయకులు మీరు కూడా వచ్చి, మల్లన్న సాగర్ లో ఇంత పసుపు కుంకుమ వేసి మీ పాపాన్ని ప్రాయశ్చిత్తం చేసుకోండి.నీళ్లతో మెదక్ జిల్లా, యాదాద్రి జిల్లా, సిద్దిపేట జిల్లాల్లో పంటలు పండడం మీకు ఇష్టం లేదా? రైతుల పొలాలు పండడం మీకు ఇష్టం లేదా?

రైతులకు నీళ్లు వచ్చిన సంతోషంతో గోదావరి జలాలకు పసుపు కుంకుమ వేసి దండం పెట్టుకుందామని వచ్చాం. దాన్ని కూడా మీరు అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం. మల్లన్న సాగర్‌లో మొదటిసారి 21 టీఎంసీ నీళ్లు నిండడం చూసి చాలా సంతోషంగా ఉంది. మల్లన్న సాగర్ పూర్తయింది. కాలువలు కూడా 90% పూర్తయ్యాయి. మిగతా పది శాతం పిల్ల కాలువలను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

యాసంగి పంటకు బ్రహ్మాండంగా మూడు నాలుగు జిల్లాలకు నీళ్లు రాబోతున్నాయి. రేవంత్ రెడ్డి హైదరాబాదుకు మంచినీళ్లు తీసుకపోతా, మూసికి నీళ్లు తీసుకుపోతా అని అంటున్నాడంటే అందుకు కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం, మల్లన్న సాగరే దిక్కు అయింది కదా.

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకెళ్లి మూసిని శుభ్రం చేస్తా అంటున్నాడు రేవంత్ రెడ్డి. హైదరాబాదుకు తాగునీరు మల్లన్న సాగర్ నుంచి అందిస్తామని ముఖ్యమంత్రి చెప్తున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోతే ఎలా సాధ్యమవుతుంది. అది మల్లన్న సాగర్ కాళేశ్వరం వల్లే సాధ్యమైతున్నది అన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి.

ఎన్నికల ముందు అబద్ధాలు ప్రచారం చేశారు. లక్ష కోట్లు వృధా అయ్యాయని, సర్వం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేశారు. అయిందే 93,000 కోట్ల ఖర్చు. అయితే లక్ష కోట్లు వృధా అయ్యాయని విష ప్రచారం చేశారు. 93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది. ఇంకా అబద్దాలను నమ్మి అబద్దాలను ప్రచారం చేసేవాళ్లు మల్లన్న సాగర్ కొచ్చి చూడండి.

పోయినసారి ఆగస్టు నెలలో చేప పిల్లలు వేసాం. ఈసారి సెప్టెంబర్ చివరికి వచ్చినా ఇప్పటివరకు చేప పిల్లలు పంపిణీ చేయలేదు. కేసీఆర్ పుణ్యమా అని చెరువులు మంచిగైనాయి. నదులను ప్రాజెక్టులతో అనుసంధానం చేసిండు కేసీఆర్. కాలం కాకపోయినా ప్రాజెక్టుతో చెరువులు నింపుకునే అవకాశాన్ని కేసీఆర్ ఇచ్చారు.

అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయి. ఎప్పటిలోగా చేప పిల్లల పంపిణీ చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. అన్ని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో రొయ్యలు, చేపలు వేసి బెస్త, ముదిరాజ్ సోదరులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 21, సెప్టెంబర్ 2024 ||







# ఐదేళ్ళలో చూడచక్కగా సర్కారు బడులు

- మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తాం
- అకనంబట్టు జడ్పీ హైస్కూల్లో మంత్రి నారా లోకేష్ ఆకస్మిక తనిఖీలు

**పూతలపట్టు, మహానాడు:** పూతలపట్టు నియోజకవర్గం అకనంబట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ ను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 8, 9,10 తరగతి విద్యార్థుల తరగతి గదులను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడి లోటుపాట్లపై ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఇంకా తమకు పాఠ్యపుస్తకాలు అందలేదని చెప్పడంతో తక్షణమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠ్యాంశాలను ఏ లాంగ్వేజ్ లో బోధిస్తున్నారని మంత్రి అడగ్గా.. తెలుగు, ఇంగ్లీషు రెండింటిలో చెబుతున్నారన్నారు. స్కూలులో బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చొని చదువుకోవాల్సి వస్తోందని.. విద్యార్థులు చెప్పగా, త్వరలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. టాయిలెట్స్ పరిశుభ్రతపై ఆరా తీయగా, మూడు నెలలుగా ఇదివరటికంటే మెరుగ్గా ఉన్నాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నేను మీ అన్నలాంటి వాన్ని... ఎలాంటి సమస్య ఉన్నా నాకు చెప్పండి.. అని మంత్రి విద్యార్థుల వద్ద అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్ళను ఉత్తమంగా తీర్చిదిద్ది, దేశంలో ఏపీ మోడల్ అని చెప్పుకునేలా చేస్తామని అన్నారు. యూరప్ వంటి దేశాల్లో మాతృభాషను ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్రంలో తెలుగు విద్యార్థులు ఇంగ్లీష్‌లో చదువుకోవడానికి కొంత ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. అయితే, ఉన్నత చదువులకు వెళ్ళాక ఇంగ్లీష్ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అన్నీ ఆలోచించి ఈ విషయంపై సముచితమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులతో మంత్రి లోకేష్ సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 70 శాతం మాత్రమే ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. పాఠశాలలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చాల్సి ఉందని టీచర్లు మంత్రికి చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లపై ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు పేర్కొన్నారు. నేను ఎవర్నీ తప్పుబట్టడానికి రాలేదు. పారదర్శకమైన విధానాలతో విద్యాప్రమాణాలను మెరుగు పర్చడమే మా లక్ష్యం.

గతంలో ఉపాధ్యాయులకు టాయిలెట్స్ బాధ్యత అప్పగించి తీవ్రంగా అవమానించడం బాధాకరం. ఒక్కసారిగా ప్రభుత్వ స్కూళ్ళను మార్చడం సాధ్యమయ్యేది కాదు. మౌలిక సదుపాయాలను కల్పించి క్రమేణా విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తాం. వెనుకబడిన విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రభుత్వ స్కూళ్ళను ఉత్తమంగా తీర్చిదిద్దుదామని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత టీచర్లపై ఉందని లోకేష్ పేర్కొన్నారు.


రాష్ట్రంలో 55% విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ళలో చదువుతున్నారని, ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నది 45% మంది మాత్రమే అని చెప్పారు. గతంలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్ లలో విద్యార్థులు అనవసరమైన కంటెంట్ చూస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయం లో టీచర్లు డేగకన్ను వేసి ఉంచాలని సూచించారు. ఇకపై ట్యాబ్స్ కు బదులుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే కంప్యూటర్ ల్యాబ్స్ అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

హైస్కూల్లోని కొన్ని తరగతి గదులు పెచ్చులూడుతున్నాయని టీచర్లు చెప్పగా, మరమ్మతులు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నానని.. విద్యాశాఖ మంత్రిగా నేర్చుకోవడానికే మీ ముందుకు వచ్చానని చెప్పారు.

గతంలో తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఏ నిర్ణయమైనా వెనువెంటనే తీసుకునేవాడినని.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో కూడుకున్నందున విద్యాశాఖలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. తరగతి గదుల పరిశీలన అనంతరం విద్యార్థులు, టీచర్లతో లోకేష్ ఫోటోలు దిగారు.

































జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 21, సెప్టెంబర్ 2024 ‖







## అభివృద్ధితో చిత్తూరు ప్రజల రుణం తీర్చుకుంటా
## బంగారు పాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

## ప్రతి హామీ నెరవేరుస్తా...

# వెనుకడుగు వేయను



**బంగారుపాళ్యం,మహానాడు:**

యువ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారు పాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5 ఏళ్ళలో చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని అన్నారు.

గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 గ్రామాలను స్పృశిస్తూ 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయని విధంగా 14 అసెంబ్లీ నియోజక వర్గాలను కవర్ చేస్తూ 45 రోజులపాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆ రోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు.

నా పాదయాత్రను అడ్డుకునేందుకు జిఓ.1 విడుదల చేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు... 5 కోట్లమంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదు. పాదయాత్ర సమయంలో ప్రతి 100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయివేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాను. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వ రోజు (2023 ఫిబ్రవరి 3)న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించాను.

ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికుల చెప్పిన మీదట ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చాను. పాదయాత్ర సమ యంలో మీరు నాపై చూపిన అభిమానానికి రుణం తీర్చుకోవ డానికి ఈరోజు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభు త్వంలో మంత్రిగా మీ ముందుకువచ్చాను. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారు. తరచూ డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతోంది.

ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకుమించిన భారంగా మారింది. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోపే ఈరోజున బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నాను. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీబాధితులు వ్యయ ప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది. తమ ఊళ్లోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకునే అవకాశం దొరుకు తుంది. యువగళం సందర్భంగా కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై అభిమానాన్ని చూపి, ఈరోజు రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

### గత స్మృతులను నెమరు వేసుకున్న లోకేష్

యువగళం పాదయాత్ర బంగారు పాళ్యంలో 100 కి.మీ. చేరుకున్న సమయంలో తాను ఆవిష్కరించిన శిలాఫలకం దగ్గర లోకేష్ సెల్ఫీ దిగారు. అభిమానులు తనను ఆపిన బంగారుపాళ్యం సర్కిల్లో ఆగి స్థానికులతో మాట్లాడి పాదయాత్రలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజున పోలీసులు మైకు లాగేయడంతో అప్పుడు తాను మాట్లాడిన భవనం ముందు సెల్ఫీ దిగారు.

### ప్రజారోగ్యానికి పెద్దపీట

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసు పత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

























జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 21, సెప్టెంబర్ 2024 ‖

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం వినుకొండ మండలం దొండపాడు గ్రామంలో శుక్రవారం ప్రారంభించగా, ఎమ్మెల్యే జీవీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. ఎన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.





నందివెలుగు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్యాంకు లిమిటెడ్, ఛైర్మన్ తోట లక్ష్మీ కోటేశ్వరరావు వరద బాధితుల సహాయార్థం రూ. 2 లక్షలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి అందచేశారు.



తెలుగు దేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని రానున్న ఉమ్మడి గుంటూరు- కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోసం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, అవకాశం కల్పించాలని పార్టీ గుంటూరు పశ్చిమ నియోజక వర్గం నేత తాళ్ళ వెంకటేష్ యాదవ్ కోరారు. 40 ఏళ్ళుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో యాదవ్ కులస్తులకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయింపులో అవకాశం రాలేదని తెలిపారు. ఈ దృష్ట్యా ఈ అవకాశం అయినా బీసీలను దృష్టిలో పెట్టుకొని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవం కాపాడండి

- ఏపీవీడబ్ల్యుఎస్ఈఎంపీబ్ల్యుఏ రాష్ట్ర అధ్యక్షురాలు మధులత

**విజయవాడ, మహానాడు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా సాధికారతకు సహకరిస్తుందని ఆశలతో ఉన్న సచివాలయ ఉద్యోగులు వారి జాబ్ చార్ట్ తో సంబంధంలేని పనులు చేయడంతో పని ప్రదేశాల్లో తీవ్ర అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సచివాలయాల మహిళ ఉద్యోగుల (ఏపీవీడబ్ల్యుఎస్ ఈఎంపీబ్ల్యుఏ) రాష్ట్ర అధ్యక్షురాలు డి. మధులత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మీడియా మాట్లాడారు. ముఖ్యంగా మహిళ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటింటి సర్వే, బీఎల్వో విధులు, కుళాయిలు సర్వే, మరుగుదొడ్ల సర్వే అని, తెల్లవారు జామున అయిదు గంటలకే పెన్షన్ పంపిణీ అని మహిళలకు ఇబ్బందులు ఉంటాయని కూడా ఆలోచించకుండా లక్ష్యాలు నిర్దేసిస్తున్నారన్నారు. వారిని మానసిక ఒత్తిడికి గురిచేయడం కరెక్ట్ కాదని, దీని గురించి ఉన్నతాధికారులు పునరాలోచించాలని ఆమె కోరారు. ప్రభుత్వం వారు తమ సమస్యలు గుర్తించి సరైన విధి విధానాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.



## వైకాపాలో సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఉండరు

- తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ
- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి, మహానాడు:** తిరుమల లడ్డూలో కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ఏమన్నారంటే..



"గవర్నర్ను కలిసి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తాం. వైకాపా విశ్వసనీయతను కోల్పోయింది. వైఎస్ఆర్ మంచి పేరు సాధిస్తే.. జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారు. హామీలు అమలు చేయకుండా గతంలో మోసం చేశారు. రుషికొండపై ఆయన కబ్జాలు చేశారు. వైఎస్ఆర్ కు జగన్ కు పొంతనే లేదు. వైకాపా అంతం అయినట్లే.. ఆ పార్టీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా అందులో ఉండరు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి" అని షర్మిల కోరారు.

## విడదల రజినిపై విచారణకు ఆదేశం

**అమరావతి, మహానాడు:** మాజీ మంత్రి విడదల రజనీ తమను బెదిరించి, భయపెట్టి రూ. కోట్లు వసూలు చేశారంటూ హోంమంత్రి అనితకు ఫిర్యాదు అందింది. పల్నాడు జిల్లా, ఎడ్లపాడుకు చెందిన బాలాజీ స్టోన్ క్రషర్ భాగస్వామి నల్లపనేని చలపతిరావు ఈ మేరకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారి తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాసరావు హోంమంత్రికి అందజేశారు. ఆ ఫిర్యాదులో తమ ప్రాణాలకు హానీ ఉందని, రక్షణ కల్పించాలని వారు వేడుకున్నారు. ఫిర్యాదును స్వీకరించిన హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించినట్టు సమాచారం.



ఫిర్యాదుదారు చలపతిరావు మరో ముగ్గురు భాగస్వాములతో కలిసి 2010 నుంచి ఎడ్లపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ వ్యాపార సంస్థను నడుపుతున్నారు. 2020 సెప్టెంబర్ తొమ్మిదోతేదీన అప్పటి ఎమ్మెల్యే విడదల రజనీ పీఏ దొడ్డా రామకృష్ణ క్రషర్ వద్దకు వచ్చి ఎమ్మెల్యే కలవమని చెప్పారు. దీంతో వారు రజనీని ఆమె కార్యా లయంలో కలిశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కలవలేదని అంటూనే.. వ్యాపారం చేసుకోవాలంటే డబ్బులు చెల్లించాలని ఆమె చెప్పారు.

తన పీఏను కలిసి అతను చెప్పిన విధంగా చేయాలని చెప్పి పంపేశారు. దీంతో వారు పీఏను కలిసారు. ఆయన రూ.5 కోట్లు చెల్లించమని చెప్పారు. అంత చెల్లించలేమని చెప్పిన క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించారు. వ్యాపారం ఎలా చేస్తారో.. మీ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.




ముఖ్యమంత్రి సహాయ నిధికి వరద బాధితుల కోసం కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి రూ.15 లక్షల విరాళం అందించారు. నియోజకవర్గ నేతలు, కార్యకర్తల భాగస్వామ్యంతో రూ.15 లక్షలకు సంబంధించిన చెక్కును సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని, పార్టీ శ్రేణులను సీఎం అభినందించారు.

# దేవుడి లడ్డులో గొడ్డు మాంసమా?

- అన్యమతస్తుల్ని ఛైర్మన్లుగా నియమించి చేసిన నిర్వాకం ఇదా జగన్?
- హిందూ ధర్మం, హిందూ దేవి దేవతలపై ఎందుకు అంత కక్ష?
- ప్రజా ప్రతినిధులకు గరుడ పురాణంపై శిక్షణను ఇప్పించాలి
- కూటమి ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో అప్రమత్తం కావాలి
- దేశవ్యాప్తంగా దేవాలయాల పవిత్రతను పరిరక్షించాలి
- కోవెళ్ళు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారనీయొద్దు
- పార్లమెంట్లో చట్టం అవసరం
- తిరుమల అపవిత్రతపై సిరిపురపు శ్రీధర్ శర్మ నిప్పులు

**అమరావతి, మహానాడు:** కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల మనోభావం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి కైకర్యాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అపచారాలు చేయటం క్షమించరాని నేరం, దేవుడే వీళ్ళకి శిక్షలు వేయాలి... కనీసం దేవుడు అంటే ఒక భయం, భక్తి లేకుండా తిరుమల స్వామివారి ప్రఖ్యాతిగాంచిన ప్రసాదం లడ్డులో గొడ్డు మాంసం నూనె, పంది మాంసం నూనె, చేప నూనె, పత్తి గింజల నూనె, పామాయిల్, సోయాబీన్ ఆయిలు వాడి లడ్లు తయారుచేసి ప్రసాదంగా అమ్మేరు అంటే ఎంత దారుణమైన, నీచాతి నీచమైన విషయమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే...

స్వామివారికి ప్రతిరోజు సుమారు 18 రకాల నైవేద్యాలు కైకర్యాలలో భాగంగా సమర్పిస్తారు. అటువంటి వాటిల్లో ఈ లడ్డు కూడా ఒక భాగం. ఆ లడ్డుకి అన్ని స్వచ్ఛమైన పదార్థాలు వాడాలని ఆగమ శాస్త్రాల్లో ఉంటే స్వచ్ఛమైన ఆవు నెయ్యిని వాడకుండా జంతువుల కళేబరాల నూనెలను, చేప నూనెలను తదితర జుగుప్సాకరమైన ఆహార పదార్థా లతో స్వామివారికి ప్రసాదాలు చేసి నైవేద్యాలు పెట్టారంటే మహా అపచారానికి పాల్పడింది జగన్ ప్రభుత్వం.



స్వామివారి నివేదనకు ప్రతి పదార్థాన్ని ఆవు నెయ్యితో తయారు చేస్తారు. అయితే ప్రతిరోజు 15 వేల కిలోల ఆవు నెయ్యి అవసరమైతే, గత ప్రభుత్వాల్లో గో సంపద ఎక్కువగా ఉన్న కర్ణాటక, తమిళనాడు తదితర ప్రభుత్వాలకు సంబంధించిన డెయిరీ ఫారం లో నుంచి స్వచ్ఛమైన ఆవు నెయ్యిని తెచ్చి వినియోగిస్తుంటే ప్రభుత్వాలకు సంబంధించిన డెయిరీల నుంచి కమిషన్ రాదని గత ప్రభుత్వంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన అన్యమతస్తులైన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బోర్డు సభ్యులు దేవుడు మీద వ్యాపారం పేరిట కమిషన్ల కోసం కక్కుర్తి పడి నకిలీ సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టారు.

ఒక అన్యమత ముస్లిం వ్యాపార సంస్థ అయిన "ఆల్ఫా" అనే మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా వ్యాపార సంస్థలకు కాంట్రాక్ట్ అప్పచెప్పి చివరికి ప్రజలతో పాటు భగవంతుణ్ణి కూడా మోసం చేశారు. దేశంలో సాధారణంగా స్వచ్ఛమైన ఆవు నెయ్యి కిలో కు 400/- ల నుండి 1000/- ల వరకు ధర పలుకుతుందని, అయితే కమిషన్ల కక్కుర్తి కోసం కేవలం 350 /- రూ. ల తక్కువ ధరకు కోట్ చేస్తే ఆ అన్యమత కాంట్రాక్టర్ గొడ్డు మాంసం, పంది మాంసాల నుంచి తీసిన నూనెలతో తయారైన నకిలీ నెయ్యి కాకుండా ఒక స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఎలా ఇస్తాడు జగన్ మోహన్ రెడ్డి?

దేశంలో ప్రభుత్వానికి సంబంధించిన ప్రఖ్యాత డెయిరీ ల్యాబ్ లో నెయ్యి నాణ్యత మీద టీటీడీ వారే పరీక్షలు చేపడితే ఆ రెండు ప్రభుత్వ ల్యాబులు ఆవు నెయ్యి స్థానంలో ఏమున్నాయో టిటిడి కి ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ అందజేశారని దాన్ని చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదనకు గురై ప్రభుత్వం ఏర్పాటు వంద రోజులు అయిన సందర్భంగా భాదతో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

జగన్మోహన్ రెడ్డి తిరుమలలో అన్యమతస్తులకు ఉద్యోగాలు ఇచ్చి, తిరుమల పవిత్రతను అపవిత్రం చేశారని, కలియుగ ప్రత్యక్ష దైవానికి ఇటువంటి దుస్థితిని పట్టిస్తే దైవం చూస్తూ ఊరుకోలేదని, గతంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి పని చేసే సమయంలో తిరుమల వెంకటేశ్వర స్వామికి ఏడుకొండలు ఎందుకని ఒక కొండ చాలని మిగిలిన కొండలు క్రిస్టియన్ చర్చి ఆర్గనైజేషన్లకు కట్టబెట్టబోతే అప్పుడు బ్రాహ్మణ సంఘాలు, భక్త బృందాలు, ప్రతిపక్షాలు ఉద్యమం చేస్తే వెనక్కి తగ్గారని దాని పర్యవసానం అప్పటి ముఖ్యమంత్రిగా పావురాల గుట్టకు పరిమితమయ్యరు.

గత ముఖ్యమంత్రులు, ప్రజా ప్రతినిధులు తిరుమల క్షేత్రం పట్ల తప్పులు చేస్తే వాళ్ళకి తగు రీతిలో స్వామివారు శిక్షలు విధించారని, వీరందరికంటే జగన్మోహన్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బోర్డు సభ్యులు ప్రజాప్రతినిధులు అతీతులు కారు. వంశపారంపర్యంగా సర్వనాశనం అవుతారు. దైవం పట్ల తాను చేసిన తప్పుడు పనులకే స్వామి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా చేశాడు. చివరికి వైసీపీ పార్టీ లేకుండా చేస్తాడని శ్రీధర్ బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో శాపనార్థాలు పెట్టారు. ఈ సమావేశంలో ఎండపల్లి శబరి శర్మ, చిలుమూరు ఫణి శర్మ, వంగవీటి చైతన్య శాస్త్రి, వడ్డమాను ప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత, సాంకేతికత కలగలిపి పటిష్ఠంగా పల్లె రోడ్లు

- ఏఐఐబీ బ్యాంకు సహాయం
- 250 జనాభా దాటిన గ్రామాలన్నీ అనుసంధానం చేసే ప్రణాళిక
- వరదలకు, వర్షాలకు పాడవకుండా నిర్మాణం
- గ్రామీణ దార్ల స్థితిగతులు మార్చేందుకు కొత్త ప్రాజెక్టు
- ఏఐఐబీ బ్యాంకు ప్రతినిధులు, అధికారుల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి, మహానాడు:** ఓ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మొదట ఆ ప్రాంతంలో రవాణా మార్గాలు మెరుగవ్వాలనేది ఆర్థిక శాస్త్ర ప్రాథమిక సూత్రం. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని రోడ్లు బాగు పడాలని, గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు నాణ్యతతో ఉండాలనే ఆశయంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పల్లెదారులకు అవసరమైన నిధులను ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ బ్యాంకు(ఏఐఐబీ) సమకూరుస్తుంది.

రాష్ట్రంలో 250 మించి జనాభా ఉన్న ప్రతి గ్రామానికి పక్కా రోడ్ల సదుపాయం కల్పించేలా, గ్రామాల మధ్య అనుసంధాన దారులను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏఐఐబీ ప్రతినిధులు పవన్ కర్కి, తౌషిక్ రెహ్మాన్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పవన్ కల్యాణ్ ప్రాజెక్టు స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు స్వరూపాన్ని బ్యాంకు ప్రతినిధులు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ బ్యాంకు ప్రతినిధులు, అధికారులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసే రోడ్లు వరదలకు కొట్టుకుపోకుండా, వర్షాలకు ఛిద్రం కాకుండా ఉండాలి. ఆధునాతన పరిజ్ఞానం ఉపయోగించి వీటిని పక్కాగా వేయండి. రోడ్ల నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దు. ఎక్కువ కాలం నిలిచిపోయేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిసారీ రోడ్లు పాడవకుండా నిబంధనల ప్రకారం పటిష్టంగా రోడ్లు వేసేలా కాంట్రాక్టర్లకు స్పష్టమైన నియమావళిని ఇవ్వాలి. పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా రాష్ట్రంలో రహదారులు లేని గ్రామాలు లేకుండా సమగ్రంగా ప్రాజెక్టు రూపకల్పన చేయండి. పనులు వేగంగా, పకడ్బందీగా జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

### ప్రాజెక్టులో భాగం అయినందుకు సంతోషంగా ఉంది

ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టు అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల నుంచి పూర్తి సహకారం ఉందన్నారు. డిప్యూటీ సీఎంకి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై, రహదారుల అనుసంధానంపై ఆయన మార్గదర్శకంలో ప్రాజెక్టు ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు వెళ్తుందని ఆకాంక్షించారు. ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉడుముడిలంక గ్రామంలో పర్యటించి అక్కడ రోడ్డుతో పాటు ఓ వంతెన నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. ఆధునాతన సాంకేతికత ఉపయోగించుకొని ఆ రోడ్డు అనుసంధానంపై డ్రోన్ తో సర్వే నిర్వహించినట్టు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు.

సాంకేతికత సాయంతో ప్రాజెక్టు మరింత శరవేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మారిన అనుకూల పరిస్థితులను ఉపయోగించుకొని ముందుకు సాగుతామని, ఇదే స్ఫూర్తితో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కూడా వేగవంతంగా జరగాలని, దీనికోసం మా వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రగతిలో భాగమై గ్రామీణ రహదారుల నిర్మాణానికి ముందుకు వచ్చి సాయం చేసిన బ్యాంకు ప్రతినిధులకు పవన్ కల్యాణ్ హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు ప్రతినిధులను సన్మానించారు.

ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు బాలు నాయక్, సి.వి.సుబ్బా రెడ్డి, పి.వి.రమణ మూర్తి, కె.చక్రవర్తి, బి.డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 'తిరుమల' దోషులపై కఠిన చర్య తీసుకోండి

- సీఎం బాబుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, మహానాడు:** తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ చోటుచేసుకుందన్న ఆరోపణలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి లేఖ రాశారు. ఆ వివరాలు యథాతథంగా...

కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం, వైకుంఠాధీశుడు శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారికి ప్రీతిపాత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతోపాటు కల్తీ నెయ్యిని, చేప నూనెను వినియోగించారని వస్తున్న కథనాలు శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలిచి వేస్తోంది.

గత పాలకులు శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం కూడా జరుగుతోందని గతంలో అనేక ఫిర్యాదులు వచ్చినా ఎన్నడూ పట్టించుకోలేదు. శేషాచలం కొండల్లో ఎర్ర చందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని విమర్శలు వెల్లువెత్తినా స్పందించలేదు. రెండ్రోజుల క్రితం(18.09.2024) ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ 'అన్నప్రసాదం నుండి లడ్డూ ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారు' అని మీరు చేసిన వ్యాఖ్యలతో ఇది నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది.

లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం అత్యంత నీచం. ఒకవేళ అదే నిజమైతే హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర జరిగినట్లుగానే అనుమానిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించడానికి, టీటీడీపై కోట్లాది మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేసినట్లుగా



భావిస్తున్నాం. సాక్షాత్తు శ్రీవారు కొలువైన పరమ పవిత్రమైన తిరుమల కొండపైనే ఇంతటి ఘోరమైన అపచారానికి పాల్పడిన వారు క్షమించరాని నేరానికి ఒడిగట్టినట్లే. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడం, అన్యమతస్తులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించడంవల్లే ఇలాంటి కుట్రలకు ఆస్కారం ఏర్పడింది. ఉన్నతస్థాయి వ్యక్తుల పాత్ర లేనిదే ఇంతటి నీచమైన పనిని నిరాటంకంగా ఏళ్ల తరబడి కొనసాగించే అవకాశం లేదు.

ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయాన్ని నిర్ధారించడంతోపాటు, ఇతర రాష్ట్రాల్లోనూ విచారణను కొనసాగించాల్సిన అవసరమున్న నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. అయితే ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే.

రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కనపెట్టి ప్రపంచం లోని యావత్ హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని, దోషులుగా తేలిన వారు ఎంతటి వారైనా, ఏ పార్టీ వారైనా సరే చట్ట ప్రకారం శిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

హిందూ ధార్మిక క్షేత్రంలో అన్యమత ప్రచారం కూడా పూర్తిగా నిషిద్ధం. దేవుడిపై నమ్మకం లేని నాస్తికులకు, అన్య మతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడంవల్లే పవిత్రమైన తిరుమల కొండపై ఇలాంటి నీచమైన, ఘోరమైన కార్యక్రమా లకు ఆస్కారం ఏర్పడింది. ఇకపై అలాంటి వారికి టీటీడీ పగ్గాలు అప్పగించకుండా, అన్యమత ప్రచారం జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరుతున్నా. తిరుమల కొండ పవి త్రతపై, లడ్డూ ప్రసాదాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.

జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 21, సెప్టెంబర్ 2024 ‖





## యువగళం జ్ఞాపకాలను మరచిపోని యువనేత లోకేష్

### - మురుగన్ టీ స్టాల్‌లో చాయ్ తాగి నాటి స్మృతులను నెమరు వేసుకున్న మంత్రి





చంద్రగిరి, మహానాడు: రాష్ట్ర రాజకీయాల్లో సంచలన ఘట్టాలను నమోదు చేసిన చారిత్రాత్మక యువగళం నాటి అనుభవాలను యువనేత నారా లోకేష్ మర్చిపోలేదు. మంత్రిగా చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన లోకేష్ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బంగారు పాళ్యం పర్యటన ముగించుకొని తిరిగి రేణిగుంట ఎయిర్ పోర్టుకు వెళుతున్నప్పుడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. యువగళం పాదయాత్ర సాగే సమయంలో గాదంకి టోల్ గేట్ వద్దకు చేరుకున్నప్పుడు లోకేష్ అక్కడ ఆగి టీ తాగారు. శుక్రవారం కాన్వాయ్ గాదంకి టోల్గేట్ వద్దకు చేరుకున్నప్పుడు ఈ విషయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని... మంత్రి లోకేష్ కు గుర్తుచేశారు. వెంటనే కాన్వాయ్ ని ఆపిన మంత్రి లోకేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ కు చెందిన మురుగన్ టీ స్టాల్ లోకి వెళ్లారు. కార్యకర్తలతో కలిసి చాయ్ తాగి యువగళం నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. బిజీ షెడ్యూల్లో సైతం దాదాపు అర్ధగంట పాటు అక్కడి కార్యకర్తల కోసం కేటాయించడంతో వారు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు.

## రాతియుగం నుండి స్వర్ణయుగం వైపు అడుగులు...

- ఎమ్మెల్యే గళ్ళ మాధవి




గుంటూరు, మహానాడు: కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ వంద రోజులు అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళ మాధవి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళ్ళారు.

శుక్రవారం 24వ డివిజన్ అంకమ్మ నగర్ నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి తిరిగి ఈ 100 రోజులలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రం రూపంలో ప్రజలకు అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ప్రజలలోకి వెళ్తున్నామని, వారి నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లోనే ప్రజల్లోకి నేరుగా వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడుగుతున్నామంటే అది మా నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మెగా డీఎస్సీ, పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక వంటి ప్రజలకు మేలు చేసే నిర్ణయాలను తీసుకుని ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబడింది. ప్రభుత్వ పనితీరుకి తార్కాణమే విజయవాడ వరదల సమయంలో అధికార యంత్రాంగం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నడిపిన తీరే నిదర్శనమని ఆమె కొనియాడారు.

పంచాయతీరాజ్ వ్యవస్థకు జీవం పోశారని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి చంద్రబాబు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారని, సంక్షేమం అభివృద్ధిని సమపాళ్ళలో ప్రజలకు అందించడంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విజయవంతం అయ్యిందన్నారు. పేదవారికి సొంత ఇంటి కల సహకారం చేసే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, వచ్చే ఏడాది మార్చిలోపు లబ్ధిదారులకు గృహాలను పూర్తి చేసి ఇవ్వబోతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, కోవెలమూడి రవీంద్ర, రాజీవ్ ఆనంద్, మానుకొండ శివ ప్రసాద్, మద్దిరాల మ్యాని, కనపర్తి శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతరావు, సుఖవాసి శ్రీనివాస్, ఆళ్ల హరి, దాసరి రమణ, దామచర్ల శ్రీనివాస్, మానం పద్మశ్రీ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ (బుజ్జి), శ్రీవల్లి, కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వర ప్రసాద్, ముత్తినేని రాజేష్,షేక్ బుడే, కొల్లి అనిల్, కామినేని చంద్ర,కరంగి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి 'దర్శి' సమస్యలు

- ఈ ప్రాంతంలో పర్యటించాలని టీడీపీ ఇన్‌చార్జి లక్ష్మి ఆహ్వానం



మద్దిరాలపాడు, మహానాడు: 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు నియోజకవర్గం, నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హెలిప్యాడ్ వద్ద తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పార్టీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వంద రోజుల్లో 1000 మంచి పనులు చేసిన చంద్రబాబుని లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరద వంటి విపత్తులను దాటుకొని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ వంద రోజుల్లో అనేక అద్భుతాలు చేపట్టి ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్న చంద్రబాబుకి జేజేలు అంటూ కొనియాడారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు త్వరితగతిన అమలైయేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో అనేక సమస్యలు తిష్ఠ వేశాయని కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధిగా చేయాల్సిన బాధ్యత నేను తీసుకున్నానని లక్ష్మి బాబుకి వివరించారు.

దర్శి నియోజకవర్గంలో పర్యటించాలని సీఎంని డాక్టర్ లక్ష్మి కోరారు. వీటన్నింటిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని నిరంతరం ప్రజల్లో పనిచేయాలని సూచించారు.

అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు సక్రమంగా చేరేందుకు మీరు అక్కడ వారధులుగా పని చేయాలని చంద్రబాబు కోరారు.

## కట్టుకథలు చెప్పే జగన్‌కు వాస్తవాలు రుచించవు

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, మహానాడు: ల్యాబ్‌లో సాక్ష్యాధారాలతో సహా నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారన్న విషయం బట్టబయలైనా జగన్ తీరులో మార్పు రాలేదని, కొవ్వు కట్టుకథ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ల్యాబ్ నివేదికలు కట్టుకథలా? జంతువుల అవశేషాలు కట్టుకథలా? చేపనూనె, పందికొవ్వు ఉండడం కట్టుకథా? కట్టుకథలు చెప్పడం ఒక్క జగన్ రెడ్డికే చెల్లిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ఎంపీ బైరెడ్డి శబరి పత్రికా ప్రకటన విడుదల చేశారు. పాపాలను కడిగేవాడు, కోరిన కోర్కెలు తీర్చేవాడు తిరుమల తిరుపతిపై కొలువుదీరిన శ్రీనివాసుడు అని, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజుకు 30వేలు-40వేల మంది దర్శించుకుంటారని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు నెలల తరబడి వేచిచూస్తారని, భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి లడ్డూ ప్రసాదం తీసుకుని, దాన్ని ఇంటికి తీసుకెళ్లి పూజ చేసి అందరికీ భక్తులు పంచుతారని గుర్తు చేశారు.

హిందువులు గోమాతను దేవతగా కొలుస్తారని, దేవుడితో సమానమైన గోమాంసం నూనెను లడ్డూలో వాడడం దుర్మార్గం అని, అత్యంత పాపం అన్నారు. తిరుమల తిరుపతి లడ్డూలో వాడే నెయ్యి కల్తీ చేయడం కంటే మరొక పాపం ఉండదని, ఈ పాపం జగన్మోహన్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆమె ఆరోపించారు. హిందుత్వాన్ని నమ్మనివాళ్లు, హిందువులు కాని వాళ్ళు అయినటువంటి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను జగన్ చైర్మన్ గా చేశాడమే ప్రధాన పొరపాటు అని విమర్శించారు. వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని, ఏడు కొండలు ఎందుకు? ఐదు కొండలు చాలు అని చెప్పి ఒక జీఓను వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని, 1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీషు వాళ్లు వాడే బుల్లెట్లకు గోమాంసం ఉందని తెలిసి బ్రిటీషు వారిపై విపరీతమైన తిరుగుబాటు మొదలైన ఘట్టం భారతదేశ చరిత్రలో ఉందన్నారు.

నేడు వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో గోమాంసం ఆనవాళ్లు, చేపనూనె ఉంది అంటే ఏం అనుకోవాలి? గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు గౌరవం, విలువఇవ్వని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముక వైసీపీ పాలనలో కనిపించిందని నేను చెబితే ఎవరూ పట్టించుకోలేదని, దేవాలయాలు ఇంకా ఎందుకున్నాయి? మన దేవుళ్లు ఎందుకు ఉన్నారు? అని నాకు అనిపిస్తోందని,



తిరుమల లడ్డూను కల్తీ చేసిన వారికి ఉరితీసినా తప్పుకాదు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు కఠిన శిక్ష వేస్తారని ఆశిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి లడ్డూ క్వాలిటీ ఎలా ఉందని ల్యాబ్ టెస్టుకు పంపారు అంటే సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంతకంటే మంచి ప్రభుత్వం ఉంటుందా? ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డూను కల్తీ చేసిన వైసీపీ దుర్మార్గులకు కఠిన శిక్ష పడాలని నేను కోరుకుంటున్నానని ఎంపీ శబరి అన్నారు.

## పర్యాటక అభివృద్ధికి సహకరించండి

- స్పెయిన్ రాయబారిని కోరిన మంత్రి జూపల్లి



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని స్పెయిన్ రాయబారి హువన్ అంతోనియో మార్సో పుజోల్‌ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావుని హువన్ అంతోనియో మార్సో పుజోల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇరు ప్రాంతాల పర్యాటక రంగాలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ... ఘనమైన తెలంగాణ, చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రగా పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు మంత్రి జూపల్లి ఈ సందర్భంగా పుజోల్‌కు వివరించారు.

ప్రపంచ దేశాల మధ్య సంస్కృతి, సాంప్రదాయల మార్పిడికి పర్యాటకం రంగం వారదిగా నిలుస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. వివిధ దేశాలతో కలిపి థీమ్ ఆధారిత సర్క్యూట్లపై దృష్టి పెట్టనున్నట్టు వెల్లడించారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు స్పెయిన్ సహకారం అందించాలని పుజోల్ ను కోరారు. ఇరు ప్రాంతాల పర్యాటకులను ఆకట్టుకునేలా పరస్పర సహకారంతో ముందుకు వెళ్దామన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించబోయే ఫోర్త్ సిటీతో విదేశీ పర్యాటకులను మరింత ఆకర్శించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జీవ వైవిధ్యం, ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం వంటివి భారతదేశంలో పర్యాటకాభివృద్ధికి సానుకూలమైన అంశాలని స్పెయిన్ రాయబారి హువన్ అంతోనియో మార్సో పుజోల్ అన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అంది స్తామని ఆయన తెలిపారు. పర్యాటకులకు స్వర్గధామమైన స్పెయిన్ ను సందర్శించాలని మంత్రి జూపల్లిని కోరారు. ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.





## 100 రోజుల కూటమి పాలనలో 1000 మంచి పనులు

- టీడీపీ దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా దర్శి పట్టణంలో 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అమలు తీరు, ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరించారు. ఈ సందర్భంగా ప్రజల బాగోగులను అవసరమైన సమస్యలను, పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... 100 రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ నాయకులు యువతకు స్ఫూర్తి ప్రదాత, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రి బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి సారథ్యంలో ఈ ప్రాంతంలో అనేక కార్యక్రమాలను చేపట్టాం... ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్న విషయం అందరికీ తెలుసు.. ఇటీవల తుపాను బీభత్సంలో ప్రజల కోసం ముఖ్యమంత్రి ఎలా పరితపించారో రాష్ట్రం వ్యాప్తంగా చూశారన్నారు. ఇచ్చిన మాట ఎలా నిలబెట్టుకున్నారు... వరద బాధితుల కష్టాలు తీర్చారన్నారు.

వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించింది.. అయినా ఆర్థిక సంక్షోభంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఒకటో తారీకు ఇంటి వద్ద పెన్షన్ల పంపిణీ, ఉద్యోగులకు జీతాలు, అమరావతి రాజధాని పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల నిర్మాణానికి కసరత్తు, ఇసుక, మద్యం, మైనింగ్ ఇలా సంక్షేమ కార్యక్రమాలు పడుతున్నారు. పేదవానికి మూడు సెంట్లు ఇంటి



స్థలానికై ఏర్పాట్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు ఇలా. వంద రోజుల్లో 100 అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని లక్ష్మి తెలిపారు.

ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ లో కూర్చుని పాలన చేస్తూ పవిత్రమైన వెంకటేశ్వర స్వామి లడ్డులో కూడా అపచారం చేశారంటే గత పాలకులు ప్రజలను ఎలా మోసం చేశారో అర్థం చేసుకోవాలన్నారు. ఇక వైసీపీ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని, అందుకు చర్చలు జరుగుతున్నాయాని చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి రాజకీయాల కోసం వివాదాలు సృష్టించవద్దు... ప్రజా సంక్షేమ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని, ముఖ్యంగా దర్శి పట్టణాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దాం.. ఇదే నా లక్ష్యం, నా గమ్యం... అభివృద్దే నా సమాధానం. కులాలు, మతాలు ఘర్షణలు లేని అభివృద్ధి దర్శిగా మారుద్దామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, 10వ వార్డ్ కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ, దత్తాత్రేయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు శుభవార్త!

- 22న మెగా జాబ్ మేళా

సత్తెనపల్లి, మహానాడు: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు నన్ను నిరుద్యోగ యువత కలిసి వారి నిరుద్యోగ సమస్యను చెప్పుకున్నారు. ఆ రోజున వారందరికీ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చానని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... నేను ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం వచ్చిన వంద రోజులలోనే నేను స్వయంగా కంపెనీలతో చర్చించి వారిని నియోజక వర్గానికి తీసుకొని వస్తా. ఈ నెల 22వ తేదీ, ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సత్తెనపల్లిలోని ప్రజావేదికలో మెగా జాబ్ మేళ జరుగుతుంది. నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 21, సెప్టెంబర్ 2024 ||







## రాష్ట్రంలో పేదల పాలిట అక్షయపాత్ర..

# అన్న క్యాంటీన్లు

- అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు కలల ప్రాజెక్టుగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన అన్నక్యాంటీన్లు పేదల పాలిట అక్షయపాత్ర అని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభివర్ణించారు. పేదల కష్టం, ఆకలిబాధ తెలిసిన వ్యక్తిగా చంద్రబాబు తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే ప్రారంభించిన అన్నక్యాంటీన్లపై కూడా జగన్ కక్షతీర్చుకోవడం దారుణమైన విషయంగా ఆయన పేర్కొన్నారు. వినుకొండ లోని తల్లి పిల్లల వైద్యశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. పలువురికి స్వయంగా అల్పాహారం వడ్డించారు.

స్థానిక ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు అక్కడే అల్పాహారం తిన్నారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు పేదలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అన్ని దానాల్లో కంటే అన్నదానం చాలా గొప్పదన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన బాటలో సమాజంలో ఉన్న పేదలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. డబ్బున్న వాళ్లకి ప్రభుత్వ సహకారం అవసరం లేదని, ఎవరైతే పేద ప్రజలు ఉన్నారో వారితో పాటు కూలినాలి పనులు చేసుకుంటూ రూ.300, రూ.400, రూ.500 సంపాదించే కార్మికులకు, పేదలకు ఈ అన్న క్యాంటీన్ల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. దాన్ని గుర్తించిన చంద్రబాబు గతంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు మూసివేయించారని మండిపడ్డారు. రూ.5కే అన్నం పెట్టి పేదల ఆకలి తీర్చే గొప్ప పథకాన్ని మూసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేన పార్టీ సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు మేడం రమేష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయుభ్ ఖాన్, పీవీ సురేష్ బాబు, షమీంఖాన్, గంధం కోటేశ్వరరావు, వాసిరెడ్డి లింగమూర్తి, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అతిథులకు జ్ఞాపికలుగా

# మన కళాకృతులు

- 'లేపాక్షి' కళలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి
- కేటాయించిన బడ్జెట్లో 40 శాతమే వినియోగించి... 60 శాతం తన సొంత సొమ్ము కళలను వినియోగించాలి
- పవన్ కల్యాణ్ నిర్ణయం

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలకు, వేడుకలకు రాష్ట్ర అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి, సత్కరిస్తారు. అదే విధంగా మన రాష్ట్రం తరపున ఇతర రాష్ట్రాలకుగానీ, దేశ రాజధానికిగానీ వెళ్ళినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రదానం చేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఉప ముఖ్యమంత్రి సదాలోచన. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కల్యాణ్ పరిశీలించారు.





శ్రీకాళహస్తి పెన్ కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసి దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు... ఇలా పలు కళాకృతులు పరిశీలించారు. ఎంపిక చేసినవాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని నిర్ణయించారు.

### 60 శాతం ఖర్చు పవన్ కల్యాణ్‌దే

అతిథులు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే, పవన్ కల్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధపరచాలని తన పేషీ అధికారులను ఆదేశించారు.



### కుమార్తె ముచ్చట తీర్చిన ఉప ముఖ్యమంత్రి

లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రి, వారి కుమార్తె ఆద్య తిలకించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కల్యాణ్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమార్తెకు అందించారు.

## టాలీవుడ్‌కు అక్కినేని సేవలు అమూల్యమైనవి

**- ఎమ్మెల్యే బాలకృష్ణ**

**హైదరాబాద్, మహానాడు:** తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గర్వకారణం... మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన పాత్రలు, తెలుగు సినిమాకు ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీమని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన కృషి, కీర్తి, స్ఫూర్తి ప్రతి నటునికి మార్గదర్శకం... ఈ శతజయంతి సందర్భంగా, తెలుగు సినీ రంగానికి ఆయన అందించిన అపారమైన సేవలకు మనమందరం శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుదాం... నాటకరంగం నుండి చిత్రరంగం వరకు, ఆయన చేసిన ప్రయాణం ప్రతి ఒక్కరికి ప్రేరణ. ఈ రోజు, ఆయనకు మనమందరం నివాళి అర్పిస్తూ, ఆయన నటన, కృషి, పట్టుదలతో వెలసిన విజయాలను స్మరించుకుందామని పేర్కొన్నారు.

## పర్యావరణ హితం కోసం మొక్కలు నాటాలి

**- ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గం 24వ డివిజన్ లో ఉన్న యస్.కే.బి.యం స్కూల్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సందర్శించారు. స్వచ్ఛభారత మిషన్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ బూని పర్యావరణ హితం కోసం మొక్కలు నాటాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. తొలుత స్కూల్ ఆవరణ, పాఠశాల గదులను పరిశీలించారు.



పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమదానం చేసి పరిశుభ్రత కోసం బాటలు వేయాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా గతంలో కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ప్రహరీ పీకల వాగుకు అనుకొని ఉండటం వల్ల, వాగు ప్రవాహానికి కూలిపోయినదని దీనివల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. వెంటనే నిర్మించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## లడ్డూ కల్తీ వ్యవహారంపై

# కేంద్రం సీరియస్

**సీఎం చంద్రబాబుకు కేంద్రమంత్రి నడ్డా ఫోన్**

**నివేదిక పంపాలని ఆదేశం**

**ఢిల్లీ,మహానాడు:** వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వార్త శ్రీవారి భక్తుల్లో ఆందోళన నింపింది. ఈ నేపథ్యంలో లడ్డూ కల్తీ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరింది. లడ్డూ కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. లడ్డూ కల్తీ అంశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోబోతున్నట్లుగా వివరించారు.

## ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం

# కాన్‌క్లేవ్- 2024 సక్సెస్




- కాన్‌క్లేవ్‌కు హాజరైన 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్
- వియత్నాం తరపున ముఖ్య అతిథి ఎంగ్యూయేన్ థాన్వ్
- ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య 'పర్యాటక బంధం'
- కల్చరల్ ఎక్ఛ్సేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు
- రెండు దేశాల మధ్య పర్యాటక అవకాశాలపై దృష్టి సారించిన ప్రతినిధులు
- రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను వృద్ధి చేయాలి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ ప్రతిపాదన

**విజయవాడ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక, కల్చరల్ ఎక్ఛ్సేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. విజయవాడ లోని నోవాటెల్ హోటల్ లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్‌క్లేవ్- 2024 జరిగింది. కాన్‌క్లేవ్ కు 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు హాజరయ్యారు. ఐరా ఓవర్సీస్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్, వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హెచ్. ఈ. ఎంగ్యూయేన్ థాన్వ్ హాజరయ్యారు. స్థానిక పర్యాటకం పై ఆసక్తి కనబరిచిన వియత్నాం ప్రతినిధులకు స్వయంగా మంత్రి ఆహ్వానం పలికారు. బౌద్ధరామాలు, స్మారకాలపై వియత్నాం ఆసక్తిని కనబర్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని మంత్రి ప్రతిపాదించారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పర్యాటక అభివృద్ధి గల అవకాశాలను మంత్రి వివరించారు. కాన్ క్లేవ్ లో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేకతలను తెలుపుతూ ప్రదర్శించిన వీడియో ఆకట్టుకుంది.



ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విజయవాడ లో టూరిజం కాన్ క్లేవ్ జరగడం సంతోషంగా ఉందన్నారు. సంస్కృతి, చరిత్ర, ప్రకృతి అందాలు, సజీవ నదులు, విశాల సముద్ర తీరంతో అలరారుతున్న ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలతో పాటు పదుల సంఖ్యలో బౌద్ధ రామాలు, చారిత్రక ప్రదేశాలు, పుణ్య క్షేత్రాలు, విహార స్థలాలున్నాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వియత్నాం ప్రతినిధులకు వివరించారు. అత్యధిక పర్యాటకులు సందర్శించే ప్రాంతంగా భారత దేశంలో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ బౌద్ధ వారసత్వాన్ని కలిగి ఉన్న నేపథ్యాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. ధాన్యకటకం (అమరావతి), భట్టిప్రోలులోని మహాస్థూపాలు, గుంటుపల్లిలోని రాతి గుహలు వంటి స్మారక ఆధారాలను ఆంధ్రప్రదేశ్ కలిగి ఉందని గుర్తు చేశారు. మహాయాన బౌద్ధమతానికి జన్మస్థలంగా, 40కి పైగా ముఖ్యమైన స్మారక చిహ్నాలకు ఆంధ్ర ప్రదేశ్ నిలయంగా ఉందన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని మంత్రి దుర్గేష్ ప్రతిపాదిస్తూ శ్రీకాకుళం - విశాఖపట్నం మధ్యన కళింగపట్నం, ముఖలింగం, శాలిహుండం, రామతీర్థం, తొట్లకొండ, పావురాలకొండ, బావికొండ, బొజ్జన కొండ, శంకరం, ఆదుర్రు, కొత్తూరు అదేవిధంగా అమరావతి-నాగార్జునకొండ మధ్యలో గుడివాడ, అమరావతి, జగ్గయ్యపేట, అల్లూరు నాగార్జునకొండ, అనుపు, చాదవరం, ఘంటసాల, ఉండవల్లి, భట్టిప్రోలు, గుంటుపల్లి తదితర బౌద్ధ రామాల గురించి ప్రస్తావించారు. ఆంధ్ర ప్రదేశ్ బౌద్ధ వారసత్వాన్ని చాటిచెప్పే లుంబినీ ఉత్సవాన్ని ప్రస్తావిస్తూ.. మూడు రోజుల పాటు నాగార్జున సాగర్‌లో ఉత్సవం అంగరంగ వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ ఉత్సవం అనేక మంది పర్యాటకులను, యాత్రికులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు.

భారతదేశం, వియత్నాం మధ్య చారిత్రక బంధం బలోపేతం చేస్తున్నందుకు పర్యాటక శాఖ మంత్రిగా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఆతిథ్యం,-మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ-పర్యాటక రంగాలలో జాయింట్ వెంచర్‌లను ప్రోత్సహించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. రాష్ట్ర సుస్థిర పర్యాటక అభివృద్ధికి ఫలవంతమైన చర్చలు జరగాలని ఆశించారు.

గత 5 ఏళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రత్యేకించి అమరావతి రాజధాని అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా డైనమిక్ లీడర్ షిప్ ఉందని, ఇప్పుడిప్పుడే అనుభవం కలిగిన నాయకుడి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథం లో ముందుకు వెళ్తుందన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయకత్వంలో హైదరాబాద్, సైబరాబాద్ లు అభివృద్ధి చెందిన విషయం మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో అమరావతి చెంతన కృష్ణా నది ఉందని ఈ నేపథ్యంలో రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇరు ప్రాంతాల మధ్య సమన్వయము కోసం భాషా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాన బౌద్ధ గమ్యస్థానాలకు కనెక్ట్ చేయాల్సిన అంశాన్ని వివరిస్తూ ఉత్తరప్రదేశ్ లో శ్రీవస్తి, ఖుషీనగర్, సారనాథ్, బీహార్ లో బుద్ధ గయా, రాజ్‌గిర్, వైశాలి ప్రాంతాలను గురించి మంత్రి వివరించారు. అదేవిధంగా 2023లో భారత్ నుండి వియత్నాం కు 3,92,000 మంది, 2022లో వియత్నాం నుండి 37,232 మంది పర్యాటకులు భారతదేశాన్ని సందర్శించారని గుర్తుచేశారు.

వియత్నాం ప్రతినిధి హెచ్. ఈ. ఎంగ్యూయెన్ థాన్వ్ మాట్లాడుతూ తొలిసారి ఆంధ్ర ప్రదేశ్ లో పర్యటిస్తున్నామన్నారు. భారత్- వియత్నాం, ఆంధ్ర ప్రదేశ్- వియత్నాం మధ్య సంబంధాలు బలోపేతం అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాగా సహకరించిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో పర్యాటక ప్రాంతాలు తమను ఆకట్టుకున్నాయన్నారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజినరీ లీడర్ అని కొనియాడారు. ఇప్పటికే భారత్ లో తమ దేశ ప్రధాని పర్యటించి బలమైన సంబంధాలకు బాటలు వేశారని వెల్లడించారు. ఈ సందర్భంగా వియత్నాం దేశంలో పర్యాటక అభివృద్ధిని వివరిస్తూ వీడియో ప్రదర్శించారు.

ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్ రావు, టూరిజం అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ మోహన్ లు మాట్లాడుతూ రాష్టంలో పర్యాటక అభివృద్ధికి గల అవకాశాలను వెల్లడించారు. కాన్ క్లేవ్ లో భాగంగా రెండు దేశాల మధ్య పర్యాటక అవకాశాలు మెరుగయ్యేలా దృష్టి సారిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. తమను ఎందుకు పెట్టుబడిదారుగా ఎంపిక చేసుకోవాలో కారణాలను, సాధించిన విజయాలను వివరించారు.

కార్యక్రమం చివర్లో లక్కీ డ్రా తీసి కొన్ని టూరిజం సంస్థలకు మంత్రి దుర్గేష్, వియత్నాం ప్రతినిధి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అదేవిధంగా వియత్నాం ప్రతినిధికి మంత్రి జ్ఞాపికను అందజేశారు. కాన్ క్లేవ్‌లో ఇంకా ఐరా ఓవర్సీస్ స్టడీస్ వ్యవస్థాపకురాలు, సీఈఓ దీప, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144